నేటి దినపత్రిక
సూర్య
అమరావతి
గుంటూరు, కృష్ణా
గురువారం
7 మార్చి
2024
పేజీలు 12

అభివృద్ధి ఎవరు చేశారో..

# ప్రజలకు తెలుసు..!

- విద్యానగర్‌లో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- 43వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన
- మంత్రి వెంట ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేసింది ఎవరో ప్రజలందరికీ తెలుసునని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. 43వ డివిజన్ విద్యానగర్, సుగాలి కాలనీల్లో పలు పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలను బుధవారం చేపట్టారు. మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలో రహదారులను అత్యంత నాణ్యతతో నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యానగర్ రెండో లైను ప్రధాన రహదారిని ఏకంగా రూ.50 లక్షల నిధులతో నిర్మించి ప్రారంభించినట్లు చెప్పారు. సుగాలి కాలనీలో రూ.45 లక్షలతో కమ్యునిటీ హాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుగాలి కాలనీలో రూ.25 లక్షలతో, రూ.3 లక్షలతో రెండు రోడ్లకు శంకుస్థాపన చేశామన్నారు. గుంటూరును శరవేగంగా అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. టీడీపీ హయాంలో యూజీడీ పేరుతో రోడ్లన్నింటినీ ఇష్టారాజ్యంగా తవ్వి పడేశారని చెప్పారు. వాటిని పూడ్చకుండా ఎక్కడి గుంతలను అక్కడే వదిలేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక నగరంలో కోట్ల రూపాయలు వెచ్చించి పలు ప్రధాన రహదారులను నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రధానంగా గుంటూరు వెస్ట్ పరిధిలో మిగతా 2లో

## రెడ్డిగూడెంలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా



- పోలీసుల కనుసన్నల్లో అక్రమ మైనింగ్ దందా
- రెవెన్యూ అధికారులు స్పందించాలి
- పోలీసు వ్యవస్థ స్పందించాలి

**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** రెడ్డిగూడెంలో రెవెన్యూ పోలీస్ అధికారులు కనుసన్నల్లో అక్రమ మైనింగ్ దందా నిర్వహిస్తూ బడా బాబులు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. గత ఇరవై రోజుల నుంచి కుదప సమీపంలోని జగ్గారపు గుట్ట నుంచి వందలాది లారీల్లో అక్రమంగా మైనింగ్‌ను తరలిస్తున్నారు. నరుకుళ్ళపాడు అడ్డరోడ్డు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కోళ్ళఫారం షెడ్‌లో అవరణలో నూతనంగా నిర్మించే పెట్రోల్ బంక్ గ్రౌండ్లో మేరక పనుల నిమిత్తం ఈ గ్రావెల్ వివినియోగిస్తున్నారు. మరికొందరైతే ఏకంగా జిల్లా సరిహద్దులను సైతం మిగతా 2లో...

## పసుపు రైతులకు టీడీపీ అండ

### రైతుల రిలే నిరాహారదీక్షకు డాక్టర్ పెమ్మసాని మద్దతు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నష్టపోయిన పసుపు రైతుకు మార్కెట్ రేటు, ప్రస్తుత రేటుకు ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేయాల్సిన బాధ్యత జగన్ ప్రభుత్వంపై ఉందని పెమ్మసాని అన్నారు. 2

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి




- ఫలప్రదంగా విజయవాడ క్యాంప్ సిట్టింగ్
- రూ. 80 లక్షల మేర పరిహారానికి సిఫార్సులు
- సకాలంలో నివేదికల సమర్పణతో బాధితులకు సత్వర న్యాయం
- స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకులు చేస్తున్న కృషి ప్రశంసనీయం
- జాతీయ మానవ హక్కుల సంఘం ఛైర్‌పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా

వివరాలు 6లో

## రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

- 52,863 మంది రైతుల ఖాతాలకు నిధులు జమ
- రూ.61.73 కోట్లు నిధుల మంజూరు

వివరాలు 2లో

నిడుబ్రోలులో ఫెర్టిలైజర్ షాపులలో

## తనిఖీలు

వివరాలు 2లో...



దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు

## సబ్సిడీ

6 లో

(మొదటిపేజీ తరువాయి)

# రెడ్డిగూడెంలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా



దాటిస్తూ బ్యాంక్ బ్యాలెన్స్‌ను టన్నుల కొద్ది పెంచుకుంటున్నారు. పచ్చని పొలాల సమీపంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న జగ్గారపు గట్టును భారీ జేసీబీలను వినియోగిస్తూ గట్టు కరిగిస్తున్నారు.

**స్పందించని రెవెన్యూ అధికారులు.**



రాత్రివేళల్లో సహజ సంపాదను అత్యధిక లారీలలో తరలిస్తున్నప్పటికి రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. అక్రమ గ్రావెల్ తరలిస్తున్న సమాచారం ఆ ప్రాంత ప్రజలకు తెలిసినప్పటికీ, పోలీసులు స్పందించాలి తప్ప రెవెన్యూ అధికారులు జోక్యం ఉండదని తప్పించుకుంటున్నారు.

**స్పందించని పోలీసులు**

రాత్రి వేళలో లారీలలో అక్రమ మైనింగ్ అనుమానాలకు తరలిస్తున్నప్పటికీ పోలీసులు స్పందించడం పలు అనుమానాలకు భావిస్తుంది. గతంలో నేటి సూర్య దిన పత్రికలో అక్రమ మైనింగ్ సరఫరాపై ప్రత్యేక కథనం ప్రచురితమైన సందర్భంలో పోలీస్‌రెవెన్యూ సంయుక్తంగా స్పందించి పలు లారీలకు మొక్కుబడిగా కేవలం రూ. 4వేల మాత్రమై పెనాల్టీ విధించి పంపించివేశారు. తిరిగి మరలా అదే తరహాలో అక్రమ గ్రావెల్ సరఫరా చేస్తున్నారు.

**తహసీల్దార్ వివరణ....**

ఈ విషయమై తహసీల్దార్ ఝాన్సీరాణీని వివరణ కోరగా గ్రావెల్ సరఫరాకు అనుమతులు ఇవ్వడం మా పరిధిలోనిది కాదన్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిగితే మైనింగ్ అధికారులు స్పందించాల్సి ఉంటుందన్నారు.

**ఎస్సై వివరణ.**

ఈ విషయమై ఎస్సై గోవిందును వివరణ కోరగా తమ సిబ్బందిని పంపించి అక్రమగ్రావెలను అరికడదామన్నారు.

## నిడుబ్రోలులో ఫెర్టిలైజర్ షాపులలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు జిల్లా నిడుబ్రోలులో వ్యవసాయ శాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, రికార్డ్స్‌లో నమోదు చేయకుండా ఫెర్టి లైజర్స్, పెస్టిసైడ్స్ విక్రయిస్తున్నారని విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సుమెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో బుధవారం రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక వ్యవసాయ అధికారితో కలసి నిడుబ్రోలు లోని రెండు ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపులలో "o" ఫార్స్ తనిఖీ చేశారు. ఈ షాపుల్లో 2 కంపెనీలకు చెందిన ఎరువుల స్టాక్ లు లైసెన్స్ లో నమోదు కానట్లు గుర్తించారు.. షాపులోని రూ. 89000/- విలువ గలిగిన ఫెర్టి లైజర్/ బయోప్రొడక్ట్ అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె. రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం..రామ చంద్రయ్య స్థానిక వ్యవసాయ అధికారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలకు తెలుసు

(మొదటిపేజీ తరువాయి)

బ్రాడీపేట ఒకటో లైను, కొరిటపాడు మెయిన్ రోడ్డు, రామనామ క్షేత్రం రోడ్డు, పట్టాభిపురం మెయిన్ రోడ్డు.. ఇలా పలు రహదారులను గొప్పగా తీర్చిదిద్దామ ని వివరించారు. కళ్లుండీ చూడలేని పార్టీ టీడీపీ అని ధ్వజమెత్తారు. నగర ప్రజలంతా తాము చేస్తున్న అభివృద్ధిని గమనిస్తూనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో త మకు మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.

**జగనన్నకు జనం జేజేలు**

స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ గొప్ప పరిపాలన అందించిన జగన న్నకు జనం జేజేలు పలుకుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మే యర్ కావటి మనో హర్‌నాయుడు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని తెలిపారు. గతంలో ఎప్పుడు, ఎవరూ అందించని గొప్ప పరిపాలనను జగనన్న



ప్రజలకు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజ న్ ఇన్‌చార్జి సతీష్‌రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు టీడీపీ అండ



(మొదటిపేజీ తరువాయి)

దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష నిరవధికంగా ఆరో రోజుకు చేరిన క్రమంలో దీక్షా శిబిరం వద్దకు వెళ్లి రైతులను పెమ్మసాని గురువారం దుగ్గిరాలలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపును నమ్మిన రైతులు తమ పంటను నిల్వ ఉంచుకొని, ధర ఎక్కువ పలికినప్పుడు అమ్ముకుంటూ ఉంటారన్నారు. ఈ క్రమంలో కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచిన పసుపు బస్తాలు అగ్ని ప్రమాదానికి గురై నెల గడిచినా స్పందించని ఈ ప్రభుత్వ తీరును ఆయన తూర్పారబెట్టారు. రైతులకు అందాల్సిన బీమాను సంబంధిత కలెక్టర్, ప్రభుత్వం ముందుగా అంచనా వేయాల్సి ఉన్నా ప్రభుత్వం నేటికీ పట్టించుకోలేదన్నారు. కనీసం స్థానిక ఎమ్మెల్యే కానీ, తహసీల్దార్ గాని ఏం జరిగిందని పలకరించకపోవడం విచారకరమని తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ ప్రమాద ఘటనపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేసిన పిదప రైతులను కలుసుకొని ఘటనపై వివరాలను పెమ్మసాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 380 మంది రైతులకు చెందిన 1.40 లక్షల బస్తాల పసుపు కాలిపోయిందని, ఇప్పటివరకు కనీసం ఈ ప్రభుత్వం బీమాకు సంబంధించిన సర్టిఫికేషన్ కూడా ఇవ్వలేకపోయిందని వాపోయారు. తమ ఎమ్మెల్యే అయితే రెండు నెలలుగా కనిపించకుండా పోయారని, ప్రభుత్వంతో ఆయనకు పనులు ఉంటేనే ప్రజలకు కనిపిస్తారా? అని ఈ సందర్భంగా రైతులు స్థానిక ఎమ్మెల్యేని ప్రశ్నించారు. పెమ్మసానికి తమ బాధను వెళ్ళబోసుకున్న వారిలో స్థానిక రైతులు పేర్ని రవి, కళ్ళం రామకృష్ణారెడ్డి, వేములపల్లి వెంకటరామయ్య తదితరులు ఉన్నారు.

**పదేళ్లు మా ప్రభుత్వమే**

ప్రజాజీవనం గాడిన పడాలంటే టీడీపీ ప్రభుత్వం కనీసం 10 ఏళ్లకు తగ్గకుండా అధికారంలో ఉండాలని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి మండలం, కృష్ణయపాలెం గ్రామంలో టీడీపీ నూతన కార్యాలయాన్ని పెమ్మసాని బుధవారం ప్రారంభించారు. పెమ్మసాని రాకను పురస్కరించుకొని గ్రామ శివారులు మొదలు టీడీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నడుమ ఆయనను స్థానిక టీడీపీ నాయకులు తీసుకువెళ్లారు. ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ తన, తమ పార్టీ విజయాన్ని ప్రజలు ఎప్పుడో నిర్ణయించేశారని, ఇప్పుడు మెజారిటీపైనే తమ దృష్టి అంతా కేంద్రీకృతమై ఉందన్నారు. స్థానికంగా, మండల పరంగా రైతులకు పలు సమస్యలు ఉన్నాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కారంపై ముందుగా దృష్టి పెడతామని డాక్టర్ పెమ్మసాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఆవల రవికిరణ్, ఈలప్రోలు శ్రీనివాసరావు, మంచికలపూడి వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసిన సీఎం







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు జిల్లాలో గత డిసెంబర్ మాసంలో సంభవించిన మిచాంగ్ తుఫాను కారణంగా వరి, మిరప, మొక్కజొన్న పంటలను నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద 52,863 మంది రైతులకు రూ.61 కోట్ల 73 లక్షల పరిహారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

బుధవారం సాయంత్రం తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ జమ చేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్.శివరామకృష్ణ తో కలసి వీక్షించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ మాసంలో సంభవించిన మిచాంగ్ తుఫాను కారణంగా జిల్లాలో వరి, మిరప, మొక్కజొన్న పంటలకు నష్టం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి పంట పొలాలలోని నీటిని తొలగించినప్పటికీ రైతులకు పంట నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్యుమ రేషన్ వెంటనే చేపట్టడం జరిగిందన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను సచివాలయాల్లో ప్రదర్శించి జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. ఇన్పుట్ సబ్సిడీ ఏ సీజన్ లో పంట నష్టానికి ఆ సీజన్ లోనే విడుదల చేయడానికి ప్రభుత్వ విధానం మేరకు ఈ రోజు జిల్లాలోని 52,863 మంది రైతులకు రూ.61 కోట్ల 73 లక్షల ఇన్పుట్ సబ్సిడీని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇది పెద్ద ఆర్థిక ప్రయోజనమన్నారు. ఇంతే కాకుండా పంట కోసిన తర్వాత వర్షానికి తడిసిన 24,327 క్వింటాళ్ళ మొక్కజొన్న, జొన్న నష్టానికి సంబంధించి 474 మంది రైతులకు 1 కోటి 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. అనంతరం 52,863 మంది రైతులకు సంబంధించి రూ.61 కోట్ల 73 లక్షల చెక్కును రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమలా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, దుగ్గిరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ళ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మండలి బుద్ధప్రసాద్‌కు అరుదైన గౌరవం దక్కింది



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు అరుదైన గౌరవం దక్కింది. యునైటేడ్ సంయుక్త రాష్ట్రాల్లో ఒకటైన న్యూజెర్సీ రాష్ట్ర సెనెట్, జనరల్ అసెంబ్లీ తీర్మాన ప్రతిని న్యూజెర్సీ మాజీ డిప్యూటీ స్పీకర్ చివాకుల ఉపేంద్ర విశ్వయోగి, విశ్వాంజి సమక్షంలో గుంటూరు విశ్వనగర్‌లో జరిగిన కార్యక్రమంలో మంగళవారం రాత్రి మండలికి అందచేశారు. ఆ పత్రంలో గాంధేయ సిద్ధాంతాల పట్ల సంపూర్ణ విశ్వాసంతో మండలి బుద్ధప్రసాద్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు వారి భాషా సంస్కృతుల పరిరక్షణకు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మండలి బుద్ధప్రసాద్ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతిగా పశు సంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రిగా, శాసనసభ్యునిగా భాధ్యతహితమైన పదవులను నిర్వహించారన్నారు. మండలి తమ నాయకత్వ పరిమతో బడుగు, బలహీన వర్గాల వారికి పేద రైతులకు, మత్స్య రంగంలో జీవిస్తున్న మహిళలకు వారి జీవితాలలో వెలుగులు నింపడానికి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేశారన్నారు. కడపజిల్లా పులివెందులలో పశుపోషణకు సంబంధించిన అత్యాధునిక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పారని హైదరాబాద్, విజయవాడ, పులివెందులలో సూపర్ స్పెషాలిటీ పశు వైద్యశాలలను నెలకొల్పారని కృష్ణాజిల్లా పులిగడ్డ– పెనుమూడి వంతెన నిర్మాణం కోసం పులిగడ్డ, విజయవాడ కరకట్టపై రహదారి నిర్మాణం లోనూ కీలకపాత్ర పోషించారని, మండలి యావర్జీవితాన్ని సమాజిక సేవా కార్యక్రమాలకు అంకితం చేసి ఒక ఆదర్శ పురుషులగా మనుగడ సాగిస్తున్నారని ఆయన నిశ్వార్ధ సేవా నిరతిని దృష్టిలో పెట్టుకుని ఒక ప్రముఖ వ్యక్తిగా గుర్తిస్తూ న్యూజెర్సీ రాష్ట్ర సెనెట్ జనరల్ అసెంబ్లీ సంయుక్తంగా తీర్మానించడం జరిగిందని వివరించారు. నికోలస్ పి స్కాటరి ప్రెసిడెంట్ ఆఫ్ ది సెనెట్, శ్రీక్రాయింగ్ జె కగ్లిన్ సంతకాలతో కూడిన తీర్మాన పత్రాన్ని చివాకుల ఉపేంద్ర బుద్ధప్రసాద్‌కు అందచేశారు. ఇతర దేశంలోని అసెంబ్లీ తనను గుర్తిస్తూ ఇలా తీర్మానం చేస్తుందని, అలాంటి సాంప్రదాయం అక్కడ ఉందని కూడా ఉపేంద్ర తెలియచేశారు. ఈ గౌరవం తెలుగు భాషోధ్యమ కారకులకు అవనిగడ్డ ప్రజలకు దక్కినట్లుగా భావిస్తున్నాని మండలి అన్నారు.

## చంద్రబాబు, పవన్‌కు పాలాభిషేకం



**నందిగామ, మార్చి 6, మేజర్ న్యూస్:** మండలం లోని కంచల గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు వీరాస్వామన్ మాట్లాడుతూ మంగళగిరిలో జరిగిన తెలుగుదేశం, జనసేన పార్టీలో ఉమ్మడి సభలో బీసీ డిక్లరేషన్ చేయడం ఆనందదాయకం చాలా సంతోషం అన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాము, పెన్షన్ ను నెలకు రూ.4000 పెంచడం చాలా మంచి విషయమని బీసీలందరూ కు ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగమే అనీ వీరాస్వామన్ ఆనందం వ్యక్తం చేశారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తామన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలను బలపరచాలని తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్క బీసీ సోదరులు కంకణం గట్టుకొని పనిచేయాలని ఈ సందర్భంగా వీరాస్వామన్ కోరారు. ఈ కార్యక్రమంలో కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు బీసీ నాయకులు ఎస్ సి నాయకులు పాల్గొన్నారు.



# అడుగడుగునా ఉప్పాలకు నిరాజనాలు

**పెడన, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా దీవెన కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రమేష్ (రాము) కు అడుగడుగునా మహిళలు నీరాజనాలు పలుకుతున్నారు. ఈ మేరకు ప్రజా దీవెన కార్యక్రమాన్ని మండల పరిధి చెన్నూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రజా దీవెన కార్యక్రమంలో గడపగడపకు తిరుగుతూ ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా వెళుతున్నామని అన్నారు. అంతేగాక రాబోయే ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని ఈ నియోజకవర్గంలో తమ వైసిపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అర్థిస్తున్నామని పేర్కొన్నారు. ఏ వీధికి వెళ్ళినా తమకు అడగడుగునా మంగళహారతులు నీరాజనాలు మహిళలు పలుకుతున్నారని తెలిపారు. ప్రతి కుటుంబంలోనూ తమ పార్టీ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఏదో ఒక పథకం లబ్ధి పొందారని ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబవుతున్న కూడలి ఆలయం







**నందిగామ, మార్చి 6, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు –కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకుని నాలుగు రోజులు పాటు జరిగే కళ్యాణ మహోత్సవ తిరణాలకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. స్వామివారి తిరణాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. తిరణాలకు నందిగామ మండలం తొర్రగుడుపాడు దాములూరు గ్రామాల మీదుగా వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నేపథ్యంలో రోడ్లపై భారీగా గుంటలు రోడ్ల ఇరువైపులా పిచ్చి చెట్లు తో దర్శనమిస్తున్నాయి. గ్రామ సర్పంచ్ గాదుల వెంకట రామారావు గ్రామ కార్యదర్శి జీవన జ్యోతి ఆధ్వర్యంలో పంచాయతీ రోడ్లు మరమ్మతి పనులు, పొ క్లీనర్ తో రోడ్ల ఇరువైపులా పిచ్చి చెట్లు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సంగమేశ్వర స్వామి ఆలయాన్ని రంగులతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తిరణాలకు ముస్తాబవుతుంది, స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరావు పర్యవేక్షణలో ఆలయం వద్ద క్యూలైన్లు పుణ్యస్నాల ఆచరించేందుకు జల్లు స్నానాలు, వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులపై ప్రత్యేక చర్యల ఆర్డిఓ రవీంద్ర, ఎంపీడీవో విశ్వనాథ్, ఎంపీపీ ఆకుల హనుమంతరావు పలు శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షలో మాట్లాడారు. గ్రామంలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో విమెన్ ఇన్ అగ్రికల్చర్ సదస్సు తొలి ఎడిషన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు యొక్క మొదటి ఎడిషన్‌ను గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ విజయవంతంగా నిర్వహించింది. ఈ రంగంలో మహిళలను వేడుక చేయడానికి ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమం, వ్యవసాయ రంగంలో విభిన్న అంశాలను ఒకచోట చేర్చడం, భారతదేశ వ్యవసాయ రంగంలో మహిళల కీలక పాత్రను గుర్తించడానికి, గుర్తించడానికి ఆలోచనాత్మక సంభాషణలలో పాల్గొనడం ఈ శిఖరాగ్ర సమావేశం లక్ష్యం. వ్యవసాయం పురుషాధిక్య రంగం అని విస్తృతంగా అపోహ ఉన్నప్పటికీ, మన దేశ డేటా భిన్నమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. భారతదేశంలో, 86.1 మిలియన్ల మంది మహిళలు, దేశంలోని మొత్తం మహిళా కార్మికులలో 60 శాతం మంది వ్యవసాయంలో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మహిళల శాతం గ్రామీణ భారతదేశంలో 84 శాతం వరకు ఉంది. మరో వైపు, అగ్రి–బిజినెస్‌లలో కూడా, పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అందువల్ల భారత వ్యవసాయంలో మహిళల కీలకమైన, ఇంకా తరచుగా విస్మరించబడుతున్న పాత్రపై వెలుగునిచ్చేందుకు ఈ శిఖరాగ్ర సమావేశం ఉద్దేశించబడింది.

## విక్కుర్తిని కలిసిన జనసైనికులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామిక వేత్త జనసేన నాయకులు విక్కుర్తి శ్రీనివాసరావును పలు ప్రాంతాల నుండి వచ్చిన జనసైనికులు మర్యాదపూర్వకంగా కలిసారు. జనసేన పార్టీ తరుపున పోటీ చేసే వారిలో విక్కుర్తి పేరు ఉండటంతో బుధవారం నియోజవర్గంలోని పలు గ్రామాల నుండి జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు విక్కుర్తిని తన స్వగృహములో మర్యాదపూర్వకంగా కలిసారు. జనసేన, టీడీపీ శ్రేణులు విక్కుర్తి కలయికతో సందడి వాతావరణం నెలకొంది.

## చిత్ర లేఖన వ్యాసరచన పోటీలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంటాక్ భారత జాతీయ కళా సంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్టణం చాప్టర్ వారు స్థానిక రాజుపేట లోని మునిసిపల్ కార్పొరేషన్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో చిత్ర లేఖన వ్యాస రచన పోటీలు మాన్యుమెంట్స్ అను అంశంపై నిర్వహించారు. 80మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మెరుగైన ప్రదర్శన కనబ రచిన వారికి ప్రశంస పత్రాలు సంస్థ కన్వీనర్ డా. ఉడత్తు శ్రీనివాసరావు అందచేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందచేశారు. విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డా. ఉడత్తు శ్రీనివాస రావు, టీచర్ శశికళ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు, కన్వీనర్ డా. ఉడత్తు శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## మండలిని మర్యాదపూర్వకంగా కలిసిన మత్తి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పెద్దలు, మాజీ ఉపసభాపతి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండలి బుద్ధప్రసాద్‌ను ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. బుధవారం మండలిని తన గృహంలో మత్తి వెంకటేశ్వరరావు కలిసి రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని ఏ విధంగా ఎదుర్కోవాలి, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించే విధంగా సమాలోచనలు, విధివిధానాలపై చర్చించారు. ఈ చర్చా కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజామోహన్‌రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీచే అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, అలాగే దేవాలయానికి వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా శాంతిభద్రతలను మరింత పటిష్టంగా అమలుపరిచేందుకు వీలుగా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యనమలకుదురు శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నూతనంగా పోలీస్ అవుట్ పోస్ట్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేసారు. ఈ పోలీస్ ఔట్ పోస్టు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి గన్నవరం డిఎస్పి జయ సూర్య, దేవాలయ అధికారులు, ఇతర పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ఔట్ పోస్ట్ ద్వారా దేవాలయానికి నిరంతరం వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, అసాంఘిక శక్తులు ఎలాంటి అల్లర్లు సృష్టించకుండా చూడడానికి, మహిళల భద్రతకు ప్రధాన భూమిక పోషించేలా పోలీస్ వారి విధులు ఉంటాయని, నిరంతరం పోలీస్ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకుమెరుగైన సేవలందిస్తారని ఎస్పీ తెలిపారు.

## ఇలపర్రు ఆర్.అండ్.బీ రహదారుకు ఇరువైపుల ఉన్న ముళ్ళకంప తొలగింపు



నందివాడ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కుదర వల్లి వంతెన దగ్గర నుండి లక్ష్మీ నరసింహపురం గ్రామం వరకు వెళ్లే ఆర్.అండ్.బీ రహదారి గుంతల మయమై రోడ్డుకు ఇరువైపులు ఉన్న ముళ్ళకంప ఉండడం వలన ఇలపర్రు, లక్ష్మీనరసిపురం, ఇమ్మనివానిగూడెం గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ప్రయాణం చేయవలసి వస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్ళవలసి వస్తుందన్నారు. కనీసం రోడ్డుకి ఇరువైపులు ఉన్న ముళ్ళకంపనైన తొలగించాలని ఇలపర్రు, ఇమ్మనవానిగూడెం, లక్ష్మీనరసిపురం గ్రామ ప్రజలు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి విన్నవించుకోగా ఆయన సానుకూలంగా స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ముందుగా రోడ్డుకి ఇరువైపులు ఉన్న ముళ్ళకంపను తొలగించాలన్నారు .ఎమ్మెల్యే కొడాలి నాని ప్రోద్బలంతో లక్ష్మీ నరసింహపురం గ్రామ వైసిపి నాయకులు తమ్మినేని రామేశ్వరరావు,నాగూర్ పెద్దిరాజు ఆధ్వర్యంలో ముళ్ళ కంపలను బుధవారం తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.

## అందరివాడైనా కాగితను గెలిపించండి



కృత్తివెన్ను మార్చి 6 మేజర్ న్యూస్ : అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు మృదు స్వభావి అయిన పెడన తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కృష్ణ ప్రసాద్ భార్య కాగిత శిరీష కోరారు. బుధవారం మండల పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాగిత కృష్ణ ప్రసాద్ ను ఆదరించాలని, తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మరల ముఖ్యమంత్రి చేసే విధంగా అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుదని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి సమిష్టిగా పనిచేసి కృష్ణ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కాగిత శిరీష ప్రతి ఇంటికి వెళుతూ వాళ్ళ యోగక్షేమాలు తెలుసుకుంటు అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం చేసే తీరు స్థానిక ప్రజానీకాన్ని ఆకట్టుకుందని స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, జనసేన మండల అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, నాయకులు నెక్కంటి భాస్కరరావు, చెన్నకేశవరావు, పాలపర్తి తాతాజీ, కానుమిల్లి నాగ శ్రీనివాసరావు, చేకూరి భాస్కరరావు, యాదవ రెడ్డి కొండ, బాబాజీసు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరులో ఎమ్మెల్యే కొడాలి నాని పర్యటన



### నూతనంగా నిర్మించిన అమూల్ డైరీ పాలకేంద్ర భవనం ప్రారంభం

గుడివాడ, మేజర్ న్యూస్: గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం మధ్యాహ్నం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన అమూల్ డైరీ పాలకేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా, పూర్తిస్థాయి వసతులు కల్పిస్తూ సీఎం జగన్ అమూల్ డైరీలను ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రవేటు డైరీలన్ని సిండికేట్ గా ఏర్పడి, జిల్లాల వారీగా పంచుకొని రైతులను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. రైతులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటైన అమూల్ డైరీలో పాలు పోస్తే లీటరుకు పది రూపాయలు ఎక్కువ ఆదాయం రైతులకు లభిస్తుందని ఎమ్మెల్యే నాని తెలిపారు. అంతేకాకుండా డైరీలో వచ్చిన లాభాలన్నీ ఏడాదికి ఒకసారి డివిడెంట్ రూపంలో తిరిగి రైతులకే చెల్లించేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారని, అమూల్ డైరీ సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొడాలి నాని కోరారు.



# ఒకరికి సహాయం చేస్తేనే మన జీవితానికి పరమార్ధం



గన్నవరం, మార్చి 6, మేజర్ న్యూస్ : ఒకరికి సహాయం చేస్తేనే జీవితానికి ఒక అర్థం పరమార్ధని ప్రముఖ సంఘ సంస్కర్త హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ గౌరవ అధ్యక్షులు గొంది మాధవరావు అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో బుధవారం గొంది మాధవరావు 88వ జన్మదినోత్సవం దివ్యాంగ బాలల మధ్యలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సంస్కర్త గొంది మాధవరావు మాట్లాడుతూ.. నా పుట్టిన రోజు స్పందన బాలల మధ్యలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మనిషి ఉన్నంత వరకే విలువని, ఉన్నప్పుడే నాలుగు మంచి పనులు చెయ్యాలని అప్పుడే జీవితానికి సార్థకత ఆయన అన్నారు. స్పందన మానసిక వికాస కేంద్రం లో ఉచితంగా విద్య, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం ఎంతో అభినందనీయని గొంది పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో ఎవరికీ వారు నా కుటుంబం, నా ఆస్తిపాస్తులు అనుకున్న రోజుల్లో ఎంతో నిస్వార్థంతో పేదలకు దివ్యాంగులకు, వితంతువులకు, విద్యార్థులకు, వృద్ధులకు సేవాకార్యక్రమాలు చేస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను ఆయన అభినందించారు. కరోనా పేరు చెబితే భయపడే రోజుల్లో ఈ సమాజానికి వెంకట్ అద్భుతమైన సేవలు అందించారని ఈ సందర్భంగా మాధవరావు ప్రశంసించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ.. ప్రముఖ సంఘ సంస్కర్త గొంది మాధవరావు జీవితాన్ని సమాజానికి అంకితం చేసారని ఆయన అన్నారు. అనంతరం గొంది మాధవరావు ఝాన్సీ రాణి దంపతులను సత్కరించి స్పందన బాలలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్పందన ప్రిన్సిపాల్ సంకాబత్తుల రజిత వెంకట్ గొంది ఝాన్సీ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రికి నేడు శంకుస్థాపన





నందిగామ, మార్చి 6, మేజర్ న్యూస్: పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించారు.సభ వేదిక ఏర్పాటు శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసే పట్టణ ప్రజలకు, ముఖ్య అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువారం నాడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంపీ కేశినేని నాని, మెడికల్ అండ్ హెల్త్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి కృష్ణ బాబు ఐఏఎస్, కమిషనర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ జే. నివాస్, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు,జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌లచే శంకుస్థాపన మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. నందిగామ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నందిగామకు 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేశారు. రూ. 34.48 కోట్ల అంచనా వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం, నవ నందిగామ అభివృద్ధిలో 100 పడకల ఆసుపత్రి కీలక ఘట్టంగా నిలుస్తుంది. ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు 100 పడకల ఆసుపత్రి మంజూరుకు ఎనలేని కృషి చేశారు.నందిగామలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ ప్రజలు వైద్యానికి విజయవాడ వెళ్లే అవసరం లేకుండా.. దాదాపు 42 విభాగాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఆసుపత్రిలో ఇప్పుడు ఉన్న సిబ్బందికి అదనంగా 54 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.నందిగామ అభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరు ఈ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.. నందిగామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నవ నందిగామ అభివృద్ధికి కృషి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ అవయవ తయారీలో నూతన ఆవిష్కరణలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సమాజ శ్రేయస్సుకు దోహదపడే నూతన ఆవిష్కరణలల్లో తమ కళాశాల విద్యార్థుల నైపుణ్యానికి పురస్కారం లభించడం గర్వకారణమని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల చెన్నై లోని అన్నా యూనివర్సిటీ లో "కురుక్షేత్ర – 2024" పేరుతో నిర్వహించిన టెక్నోవేషన్ – ఇంటర్ కాలేజీ ప్రాజెక్ట్ కాంపిటీషన్ లో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఐ ఓ టి విభాగంలో 3వ సంవత్సరం చదువుతున్న జి.భరణి విష్ణు, బి.త్రినాధ్ ల, బి.శ్రీనివాసులు, బి .వై. వినూత్న, 2 వ సంవత్సరం చదువుతున్న శ్రీ వైష్ణవి , డేటా సైన్స్ విభాగం లో 3వ సంవత్సరం చదువుతున్న కె వి యెన్. సాయి కళ్యాణి, ఐ టి విభాగంలో 3వ సంవత్సరం చదువుతున్న వి. శ్రీవల్లితో కూడిన 7మంది విద్యా ర్థుల జట్టు తయారు చేసిన "కృత్రిమ చేయి" అవయవ నూతన ఆవిష్కరణ ప్రదర్శనకు తృతీయ స్థానం పొంది అవార్డు ను, నగదు పురస్కారాన్ని అందు కున్నారు. ఈ సందర్భంగా కళా శాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ బుధవా రం బహుమతి అందుకున్న విద్యార్థులను అభినందించారు. ప్రతి మనిషి రోజువారీ జీవన కార్యకలాపాలకు వినియోగించే ప్రధాన అవయ వమైన "చేయి" కోల్పోయిన వారికి, మార్కెట్లో లభించే కృత్రిమ అవయవానికి భిన్నంగా తమ కళాశాల విద్యార్థుల నూతన ఆలోచనలతో అన్ని విభాగాల కదలికలను కల్గి సహజసిద్ధంగా రూపొం దించిన కృత్రిమ చేతి అవయవ నూతన ఆవిష్కర ణకు పురస్కారం లభించడం ఆనందదాయకమని, ఇది తమ కళాశాల విద్యార్థుల సమాజ సేవా నిరతికి నిదర్శనమని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ అభివర్ణించారు. తమ కళాశాల విద్యార్థులు రూపొందించిన నూతన కృత్రిమ అవయవం అతి తక్కువ వ్యయంతో, తేలికపాటి బరువు కలిగి, చేయి లోని వివిధ విభాగాల కదలికలు సహజ భుజం యొక్క కదలికలకు అనుగుణంగా కృత్రిమ అవయవానికి అమర్చిన వైర్ల వలన సహజసిద్ధంగా పనిచేస్తూ, అవసరాలకు అనుగుణంగా చేయి కదలిక అవసరమైన వేగంతో పనిచేస్తూ, నీరు మరియు అగ్ని ప్రమాదాల నుంచి ఇబ్బంది లేకుండా కృత్రిమ చేతి అవయవం తయారు చేయబడటం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్,అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్. వి. శ్రీనివాస రావు, కళాశాల ఎమ్ సి ఏ విభాగాధిపతి, కళాశాల ఇన్నోఫోర్జ్ : ఐడియేట్ అండ్ ప్రోటోటైప్ క్లబ్ కన్వీనర్ డా: కె కార్తీక పవన్, కళాశాల ఐ ఓ టి విభాగాధిపతి డా:నాగ మల్లేశ్వర రావు, కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి డా: ఎమ్ వి పి చంద్ర శేఖర్ తదితరులున్నారు.

# మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం లోని పలు గ్రామాల్లో రెండు కోట్ల 45 లక్షల 34 వేల రూపాయల వ్యయంతో నూతన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రాలను సిసి రోడ్లను ప్రజా ప్రతినిధులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి హాజరై పెనుమూ లిగ్రామంలో ఉన్న జగనన్న కాలనీలో నిర్మాణం చేపట్టిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాన్ని ప్రజాప్రతినిధులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా చిలువూరు, తుమ్మపూడి దుగ్గిరాల ,చినపాలెం, నల్ల మేకలవారి పాలెం ,చుక్కపల్లి వారి పాలెం గ్రామాల్లోని సిసి రోడ్లను రిబ్బన్ కట్ చేసి టెంకాయలు పెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మండలంలో 2:30 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. దాతల సహకారాన్ని అందించారు.



గ్రామ నడిబొడ్డున ప్రభుత్వ కార్యాలయా. లను నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు సత్యం సుబ్రహ్మణ్యంలు ముందుకు వచ్చి సహృదయంతో గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు విలువచేసే భూమిని ప్రభుత్వ కార్యాలయాలకు బహుకరించడం అభినందనీయమన్నారు .అనంతరం స్థల దాతలను పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు . మండలంలో పలు అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభించి శిలాఫల కాలను. ఆవిష్కరించారు. పెనుమూలి లో నూతన ప్రభుత్వం భవనాలతో పాటుగా మండలంలోని గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన 11 సీసీ రోడ్లు, డ్రైనేజీ రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో గ్రామాలు ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు .తదుపరి చిలువూరు తుమ్మపూడి, మో రంపూడి దుగ్గిరాల, నల మేకల వారి పాలెం ,చిక్కపల్లి వారి పాలెం చిన.పాలెం గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించడం జరిగిందన్నారు. వివిధ గ్రామాల ఆర్థిక సంఘాల ఉపాధి హామీ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు .రాష్ట్ర మరింతగా అభివృద్ధి చెందాలంటే రానున్న రోజుల్లో తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు ,పార్టీ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తముగా ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు



పెదకాకాని మేజర్ న్యూస్ :¬ ఎదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో బుధవారము మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల మొదటి రోజు శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అమ్మవారుగా భక్తులు దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారుడిగా అలంకరించినారని ఆలయ ఉపకమీషనరు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వర ప్రసాదరావు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు తెలిపారు. దేవస్థాన అన్నప్రసాద భవనము నందు భక్తులు శ్రీ స్వామి వారి అన్నప్ర సాదమును స్వీకరించినారు. దేవస్థానము నకు విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్య ము కలుగకుండ ఆలయ అధికా రులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకు న్నారు బ్రహ్మోత్సవములలో భాగముగా బుధవారము ఉద యం గం.5.00 లకు సుప్రభాత సేవ, పంచహారతులు గం.8.30 లకు శ్రీ స్వామి వార్కి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, సాయంత్రంగం.4.30 లకు దేవస్థాన యాగశాల నందు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, దీక్షధారణ, త్రిశూలపూజ, అంకురారోపణ, వాస్తుపూజ, శైవాగ్ని ప్రతిష్ఠాపన, రాత్రి గం.10.30 లకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతానముద్దలు పెట్టు కార్యక్రమ ములు శైవాగమ పద్ధతిన దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు పర్యవేక్షణలో వేదపండితులు, నిర్వహించారు బుధవారము సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా సా॥ గం.5.00లకు ఎ. రామకృష్ణశాస్త్రి, గుంటూరు వారిచే భక్తిరంజని, సా॥ గం.6.00లకు జి.జె. సుధాకర్, విజయవాడ వారిచే హరికథ, రా॥ గం.7.00లకు ఎ. తేజశ్విప్రఖ్య, తెనాలి వారిచే కూచిపూడి నృత్యం, రా॥ గం.9.00లకు యం. మరియదాసు, గుంటూరు వారిచే శ్రీ రామాంజనేయయుద్ధం నాటకం నుండి యుద్ధం సీను, రా॥ గం.10.00లకు పి. ప్రసాదు, తెనాలి వారిచే శ్రీ సత్యహరిశ్చంద్ర నాటకం నుండి అడవిసీను, అమ్మిశెట్టి రంగారావు, సుద్దపల్లివారిచే వారణాశి శీను, శ్రీ యల్. గురవయ్య, గుంటూరు వారిచే కాటిసీను మొదలైన సాంస్కృతిక కార్యక్రమములు భక్తులను కనువిందు చేశాయి బ్రహ్మోత్సవముల 2వ రోజు గురువారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవి అలంకారముగా దర్శనం ఇవ్వనున్నారు

# తెనాలిలో తెలంగాణ మద్యం పట్టివేత



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మునగాల తారకకృష్ణను మంగళవారం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు.అతని వద్ద నుంచి 51 తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సిఐ దశరథరామయ్య తెలిపిన వివరాల ప్రకారం రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో,డిఎస్పీ నేతృత్వంలో వన్ టౌన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న స్థావరంపై దాడులు చేశామన్నారు.విక్రయించే మద్యం తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినదని ఇతనిపై గతంలో కూడా మద్యం కేసు ఉన్నదన్నారు.46 ఫుల్ బాటిల్స్,5 క్వాటర్ బాటిల్స్ ను అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించామన్నారు.ఈ దాడులలో వన్ టౌన్ పోలీసులు ఉన్నారు.

# పేదరికం పోవాలంటే చదువు ఒక్కటే మార్గం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రతి కుటుంబంలో ప్రతి కుటుంబంలో పేదరికం తొలగిపోవాలి అంటే చదువు ఒకటే మార్గమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. గుంటూరు రూరల్ మండలం, జొన్నలగడ్డ గ్రామంలో గల "రామాలయంలో" జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో గల ప్రాథమిక పాఠశా పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం రూరల్ మండలం జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు, గ్రామ సర్పంచ్ లు మబ్బు శిరీష , ఆరుదల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బీసీ డిక్లరేషన్ పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు



పెదకాకాని మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతులు మీదగా మంగళవారం ప్రకటించిన బి.సి. డిక్లరేషన్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం పెదకాకాని మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు సెంటర్లో వున్న %చీ.ు.=%. రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం చంద్రబాబు , పవన్ కళ్యాణ్ కు సంఘీభావం తెలుపుతూ ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల రాష్ట్ర, జిల్లా, మండలం, గ్రామ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ








**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రకృతి వైపరీత్యాల వలన దెబ్బతిన్న 93,665 మంది రైతులను ఆదుకునేందు కోసం రాష్ట్ర ప్రభుత్వం 101.44 కోట్ల రూపాయల ఇన్పుట్ సబ్సిడీని మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి లోని వారి క్యాంపు కార్యాలయం నుండి 2023 లో వర్షాభావం, డిసెంబర్ 2023లో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వలన నష్టపోయిన వ్యవసాయ ఉద్యానవన రైతులు 11.60 లక్షల మందికి రు.1295 కోట్ల ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి వారి ఖాతాలో నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి మచిలీపట్నం కలెక్టరేట్ విసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం డిసెంబర్ 3 వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు కురిసిన మిచౌంగ్ తుఫాను వర్షం వలన ఖరీఫ్ 2023లో సాగు చేయబడి వివిధ దశలో ఉన్న వరి, మొక్కజొన్న, మినుము, వేరుశనగ, పత్తి పంటలు ముంపునకు గురై నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మండల, రెవెన్యూ డివిజనల్ స్థాయిల్లో వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో ఇన్యుమరేషన్ కమిటీ ఏర్పాటు చేసి మిచౌంగ్ తుఫాను వర్షము వలన పంటలు కోల్పోయిన రైతుల జాబితాలను గ్రామాల వారీగా తయారుచేసి నష్టపరిహారం కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

జిల్లాలో 58,835.56 హెక్టార్లలో వ్యవసాయ పంటలు నష్టపోయిన 92,318 మంది రైతులకు రు.99.90 కోట్లు సబ్సిడీ, 462.42 హెక్టారులలో ఉద్యాన పంటలు నష్టపోయిన 1209 మంది రైతులకు 1.12 కోట్ల రూపాయలను ఇన్పుట్ సబ్సిడీ మొత్తం 93,527 మంది రైతులకు రు.101.02 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే గత మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న జొన్న పంటలలో 164.84 హెక్టార్లలో కోత అనంతరం జరిగిన పంట నష్టాలకు గాను 138 మంది రైతులకు 41.21 లక్షల పంట నష్టపరిహారం నేడు ముఖ్యమంత్రి సంబంధిత రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. ఆ ప్రకారం జిల్లా మొత్తం కలిపి 93,365 మంది రైతులకు 101.44కోట్ల రూపాయల ఇన్పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ జమల పూర్ణమ్మ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ బోర్డు డైరెక్టర్ దిలీషాద్ నజరానా,జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి వ్యవసాయ శాఖ డిడి మణిదర్, మనోహర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శ్రీకాకుళ నాగేశ్వరరావు, పట్టపు నాని, పొట్లపాలెం వైస్సార్సీపీ నాయకులు గాజులు మాధవ, వివిధ రైతు సంఘాల నాయకులు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు కృషి








**ఫలప్రదంగా విజయవాడ క్యాంప్ సిట్టింగ్**

**రూ. 80 లక్షల మేర పరిహారానికి సిఫార్సులు**

**సకాలంలో నివేదికల సమర్పణతో బాధితులకు సత్వర న్యాయం**

**స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకులు చేస్తున్న కృషి ప్రశంసనీయం**

**జాతీయ మానవ హక్కుల సంఘం చైర్‌పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 6, మేజర్ న్యూస్ :** దేశంలో మానవ హక్కుల పరిరక్షణకు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) కృషిచేస్తోందని.. రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన కేసులకు సంబంధించి విజయవాడలో నిర్వహించిన క్యాంప్ సిట్టింగ్, ఓపెన్ హియరింగ్ ఫలప్రదంగా ముగిసినట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా అన్నారు. జాతీయ మానవ హక్కుల సంఘం చైర్‌పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా సారథ్యంలోని బృందం బుధవారం నగరంలోని లబ్బీపేట పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మానవ హక్కుల ఉల్లంఘన కేసుల విచారణకు క్యాంప్ సిట్టింగ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు డాక్టర్ డి.ఎం.మూలే, రాజీవ్ జైన్, విజయభారతి సయాని, సెక్రటరీ జనరల్ భరత్ లాల్, రిజిస్ట్రార్ (లా) సురాజిత్ డే, కమిషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. క్యాంప్ సిట్టింగ్ ముగిసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అదే విధంగా స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకులతో సమావేశమయ్యారు. అనంతరం ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా.. కమిషన్ సభ్యులు, సీనియర్ అధికారులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. క్యాంప్ సిట్టింగ్‌లో 30 కేసులను విచారించి, తగిన మార్గదర్శకాలు, ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఫిర్యాదుదారుల సమక్షంలో కేసులను విచారించినట్లు పేర్కొన్నారు. వైద్య విద్యార్థుల హాస్టల్ సమస్య పరిష్కారానికి ఆదేశాలిచినట్లు తెలిపారు. సర్పంచ్‌ను పోలీసులు అక్రమంగా కస్టడీలో ఉంచిన కేసులో రూ. 25 వేలు పరిహారం చెల్లించాలని కమిషన్ ఆదేశాలను జారీచేసిట్లు వెల్లడించారు. పింఛనుదారు ప్రయోజనాల ఆలస్య చెల్లింపుపై వడ్డీ చెల్లించాలని ఆదేశించడం వంటివి చేసినట్లు వివరించారు. మొత్తంమీద క్యాంపు సిట్టింగ్ సందర్భంగా రూ. 80 లక్షల మేర పరిహార చెల్లింపులకు సిఫార్సు చేసినట్లు వెల్లడించారు. 17 కేసుల్లో తుది ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని.. వీటి లో అయిదు అంశాలకు పరిహారాలకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. లైంగిక నేరాల కేసుల్లో బాలబాలికలకు నష్టపరిహారం విషయంలో పోస్కో కోర్టు ముందు ప్రతిపాదనలు ఉంచాలని కమిషన్ అధికారులను ఆదేశించినట్లు వివరించారు. పరిహారం విషయంలో ఎన్ఏఎల్ఎస్ఏ రూపొందించిన మార్గదర్శకాలను నిర్ధారించుకోవాలని సూచించినట్లు తెలిపారు.

**సకాలంలో నివేదికల సమర్పణతో బాధితులకు సత్వర న్యాయం**

రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, సీనియర్ అధికారులతో కూడా కమిషన్ సమావేశమైనట్లు తెలిపారు. మానసిక ఆరోగ్యం, వెట్టి చాకిరీ, ఆహార భద్రత హక్కు, జ్యుడీషియల్–పోలీసు కస్టడీలో ఆత్మహత్యల నివారణ తదితర అంశాలపై కమిషన్ జారీచేసిన వివిధ సలహాలపై కార్యాచరణ నివేదికలను సమర్పించాలని కోరినట్లు వివరించారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు వీలుగా అధికారులు సకాలంలో నివేదికలు అందించాలని సూచించినట్లు తెలిపారు. దీనివల్ల బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. కేసుల విచారణ అనంతరం స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకుల ప్రతినిధులతో కూడా సమావేశం నిర్వహించడం జరిగిందని.. వినికిడి లోపం ఉన్నవారు, మెంటల్లీ ఛాలెంజ్డ్ విద్యావకాశాలు పొందడంలో తలెత్తుతున్న ఇబ్బందులు, బాలల గృహాల్లో చిన్నారులపై వేధింపులు, అక్రమ రవాణా వంటి మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి వివిధ అంశాలను సమావేశంలో లేవనెత్తినట్లు తెలిపారు. రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకులు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని.. నిర్భయంగా, నిష్పక్షపాతంగా వీటిని కొనసాగించాలంటూ ప్రోత్సహించినట్లు వివరించారు. దేశంలో మానవ హక్కుల పరిరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో వీరి భాగస్వామ్యం ఎంతగానో దోహదపడుతుందని స్పష్టంచేసినట్లు తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనలపై ఆన్‌లైన్‌లో %hrcnet.nic.in% ద్వారా ఫిర్యాదు చేయొచ్చని సూచించారు.






# ఉన్నత విద్యకు చిరునామా ఏఎన్‌యు 'దూరవిద్య' కేంద్రం

**టి. గీతా వాణి**

ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయి. కు టుంబ పోషణలో భాగంగా నేరుగా వెళ్లి చదువుకోలేని పరిస్థితి నేటి యువతకు ఎదురవుతోంది. చదవాలనే ఆపేక్ష, ఉన్నత విద్యావంతులవ్వాలనే కోరిక తీర్చుకోవడం గతంలో గగనమయ్యేది. కానీ నేడు అది చేతికందేంత దూరంలోనే ఉంది. అండర్ గ్రాడ్యుయేట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకూ అన్ని డిగ్రీలూ ఇస్తూ విద్యాధికులను చేయడమే ధ్యేయంగా ఆచార్య నాగార్జునా యూనివర్శిటీ దూర విద్యా కేంద్రం(ఏఎన్‌యు-సిడిఇ) సేవలందిస్తోంది. వేలమంది విద్యార్థులు ఇక్కడ నుండి పట్టాలు పొంది జీవితంలో స్థిరపడ్డారు. ఉద్యోగులు ఉన్నత స్థానాలను పొందారు. ఆచార్య నాగార్జునా యూనివర్శిటీ దూరవిద్యా కేంద్రం ఎంతోమందికి జీవితాన్ని, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాలు పొందడంలో కీలకపాత్ర పోషించింది. అత్యంత నైపుణ్యమైన సిబ్బంది సహకారంలోనూ, విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడంలోనూ ఎంతో ప్రేమగా వ్యవహరించే ఈ కేంద్రం ఇప్పుడు రాష్ట్రంలోనే ఎంతో పేరుపొందింది. ఈ కేంద్రంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు మొత్తం 27 అందిస్తున్నారు. వీటిల్లో యుజి కోర్సులు 13, పిజి కోర్సులు 14 ఉన్నాయి. ఇవి కాకుండా రెండు డిప్లొమా కోర్సులు, రెండు సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బంది వారు విధులు నిర్వహించుకుంటూనే విద్యను అభ్యసించే విధంగా సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెట్టారు. వీటికి అత్యధిక డిమాండు ఉంది. ఆచార్య నాగార్జునా యూనివర్శిటీకి ఇప్పటికే నాక్ గుర్తింపు ఉంది. దూరవిద్యా కేంద్రానికి అదే వర్తిస్తుంది. 1967లో ఆంధ్రా యూనివర్శిటీ పిజి సెంటర్‌గా ఏర్పాటైన ఇది 1976లో పూర్తిస్థాయి యూనివర్శిటీగా ఏర్పాటైంది. ఇప్పుడు ఏకంగా దూరవిద్య ద్వారా వేలమందికి డిగ్రీలు ఇస్తోంది. అంతేకాదు ఎక్కడికక్కడ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేసింది. విద్యార్థులు ఎవరూ నేరుగా విశ్వవిద్యాలయానికి రాకుండా ఎక్కడికక్కడ సలహాలు పొందేలా అన్ని చోట్లా సెంటర్లను పెట్టింది. పుస్తకాలను వాటిద్వారానే అందజేస్తోంది. ఒక ముక్కలో చెప్పాలంటే అవసరమనుకున్న వారికి ఇంటివద్దకే డిగ్రీని అందించే విధంగా ఎవరికీ ఇబ్బంది లేని విధంగా దూర విద్యా కేంద్రం నడుస్తోంది. వీటి ద్వారా డిగ్రీలు పొందిన వారు యుపిఎస్‌సి, ఎపిపిఎస్‌సి నిర్వహించే పరీక్షలకు అర్హులు. కొన్ని యూని వర్శిటీలు ఇచ్చే దూరవిద్య డిగ్రీలకు కొన్ని పరీక్షల్లో అర్హత ఉండదని , నాగార్జునా యూని వర్శిటీ పాటిస్తున్న విలువలకు ఇక్కడ ఇచ్చే డిగ్రీకి అంతే విలువ ఉంటుందని డైరెక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. 2003లో ఏర్పాటు చేసిన ఈ దూరవిద్యా కేంద్రం ద్వారా బిఏ, బిబిఏ, బి.కాం(జనరల్), బికాం(కంప్యూటర్ అప్లికేషన్), బిఎల్ఐఎస్‌సి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఎంఏ ఇంగ్లీషు, ఎంఏ తెలుగు, ఎంఏ హిందీ, ఎంఏహిస్టరీ, ఎంఏ ఎకనామిక్స్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ సోషియాలజీ, ఎంఎస్‌డబ్ల్యు, ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, ఎంఏ హెచ్‌ఆర్‌ఎం, ఎంకాం, ఎంఎల్ఐఎస్‌సి కోర్సులు అందిస్తున్నారు. వీటితో పాటు సర్టిఫికెట్ కోర్సులుగా హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలింగ్, హోటల్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, డిప్లొమా కింద సైకలాజికల్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్, ఫుడ్ ప్రొడక్షన్ కోర్సులు అందుబాటులో ఉంచారు. మొత్తం 31 ప్రొగ్రామ్స్‌ను దూరవిద్య అందిస్తోంది. దీనికి యుజిసి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో నుండి గుర్తింపు ఉంది. అలాగే దేశంలోనే ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సెంటర్లలో ఒకటిగా పేరుగాంచింది. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను యూనివర్శిటీలో ఎంతో అనుభవజ్ఞులైన సిబ్బంది తయారు చేస్తున్నారు. అంతేకాదు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ప్రింటింగ్ రూపంలోనూ, సాఫ్ట్‌కాపీ రూపంలోనూ నేరుగా అందజేస్తోంది. ఫీజులు కట్టడం, పరీక్షల తేదీలు, సమయాలు, వారికి అవసరమైన సలహాలు, సూచనలు మొత్తం ఆన్‌లైన్‌లోనే పొందుపరచడం ఈ దూరవిద్యా కేంద్రానికి ఉన్న ప్రాధాన్యత. అంతేకాదు ఎప్పటికప్పుడు ఈమెయిల్స్, ఫోన్ మెసేజుల ద్వారా విద్యార్థులకు పూర్తి స్థాయి సమాచారం అందించడం మరో గొప్ప విషయం. మరీముఖ్యంగా ఇక్కడ విద్యను అభ్యసించే వారిలో డిఫెన్స్ సిబ్బంది, వికలాంగులకు ఫీజులు రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. దీని ద్వారా వారిని మరింత ప్రోత్సహించిన వారిమి అవుతామనీ నిర్వాహకులు చెబుతున్నారు. అలాగే ఒక ట్రాన్స్‌జెండర్ దూరవిద్యద్వారా ఉన్నత చదువులు చదువుతున్నారనీ, ఇటువంటి వారు ఇంకెవరయినా ముందుకు వస్తే వారికి ఫీజు రాయితీ ఇవ్వడంలో వెనుకాడబోమని వారి ఉన్నతిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నామని డైరెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో కు టుంబ జీవనం కష్టంగా మారింది. ఉన్నత చదువులు చదవడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది, కుటుంబాన్ని పోషించుకుంటూ డిగ్రీ సంపాదించుకుని పట్టుదలతో ఉద్యోగం సాధించడం ఒక ధ్యేయం అయితే, అప్పటికే చిరుఉద్యోగాల్లో చేరిన వారు ప్రమోషన్ల కోసం డిగ్రీలు సంపాదించడం మరొక అవసరంగా ఉంది. వీటికంటే కూడా తల్లిదండ్రులు కష్టపడి పంచేసుకునేవారైతే పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలనే కోరిక ఉన్న వారి ఆశలకు నిలువెత్తు ఆశాకిరణంగా దూరవిద్యా కేంద్రం నడుస్తోంది. విద్యాధిక సమాజం కోసమే కృషి దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య బట్టు నాగరాజు ఎంతోమంది ఇబ్బందులు పడుతూ ప్రతిరోజూ వేర్వేరు ఉపాధి మార్గాలు వెతుకుంటూ చదువుకోవాలనే ఆసక్తి, కోరికను ఆచార్యా నాగార్జున యూనివర్శిటీ దూరవిద్యా కేంద్రం నెరవేరుస్తోంది. ఇది తాము చేస్తున్న పనికి, బాధ్యతలకు ఎంతో ఉత్సాహాన్ని , ఆనందాన్ని ఇస్తోంది. దీనికి వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ ప్రోత్సాహం ఎంతో ఉంది. అంటే తామేదో చేస్తున్నామని కాదు, ఎంతోమంది విద్యాధికులను చేయడం యూనివర్శిటీలో ఒక ముఖ్యమైన విధిగా భావిస్తున్నాం. ముఖ్యంగా గృహిణులు, ఉద్యోగస్తులు, వేర్వేరు ప్రొఫెషనల్ రంగాల్లో ఉన్న వారు కూడా అదనపు అర్హతల కోసం విద్యను అభ్యసిస్తున్నారు. అనుకోని సంఘటనతో జైళ్లకు వెళ్లినవారిలోనూ కొంతమందికి ఇక్కడ నుండి విద్యా ప్రదానం చేశాం. అలాగే సమాజంలో హేళనకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లకూ డిగ్రీలు ఇచ్చేందుకు మేము అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించాం.

**- ఆచార్య నాగరాజు**

# మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం - సీఎం జగన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ వర్షాభావం వల్ల, మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోగా రైతన్నలకు తోడుగా, అండగా ప్రభుత్వం ఉంటుందనే భరోసాను కల్పిస్తూ అడుగులు ముందుకేస్తున్నామన్నారు. రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు ఇంత క్రమం తప్పకుండా, పారదర్శకంగా చేయాల్సిన మంచి రాష్ట్రంలో ఎప్పుడూ చేయలేదు. మొట్టమొదటి సారిగా పరిస్థితులు మార్చాం. గ్రామస్థాయిలో ఆర్బీకేలు, సచివాలయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్-2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీ(పంట నష్టపరిహారం)ని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ. 1,294.58 కోట్ల పరిహారాన్ని ముఖ్యమంత్రి జగన్ బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. గతేడాది ఖరీఫ్ వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులకు, ఈ రబీ సీజన్‌లో మిచాంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసాను కల్పిస్తూ అడుగులు వేస్తున్నాం. ఏపీలో ఈ మాదిరిగా ప్రభుత్వాలు రైతులకు ఏదైన నష్టం జరిగితే ఇంత పారదర్శకంగా చేసిన సందర్భాలు లేవు. ఏ రోజు కూడా ఇలాంటి పరిస్థితి గత ఐదేళ్లలోజరగలేదు. మొట్ట మొదటిసారిగా పరిస్థితులు మారాయి. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థ, ఆర్‌బీకే వ్యవస్థలు రావడంతో పరిస్థితులు మారాయి. పంట వేసిన వెంటనే ఈ%--%క్రాప్ నమోదు చేస్తున్నారు. పూర్తి డేటా అందుబాటులోకి రావడంతో వరదలు, మరో కారణం వల్ల ఏ పంట నష్టం జరిగినా అత్యంత పారదర్శకంగా జాబితాను రూపొందిస్తున్నాం. సచివాలయ పరిధిలో లిస్ట్ ఏర్పాటు చేసి రైతులు చూసుకునే వెసులుబాటు కూడా అందుబాటులో ఉంటుంది. ఇలాంటి గొప్ప వ్యవస్థ గ్రామ స్థాయిలోకి రావడం, ఎక్కడా కూడా వివక్ష లేకుండా పూర్తి పారదర్శకంగా పరిహారం అందజేస్తున్నాం. ప్రతి రైతుకు కూడా అందాల్సిన సాయం, అందాల్సిన సమయంలో అందిస్తున్నది కేవలం ఈ 57 నెలల పాలనలోనే జరుగుతుంది. నిజంగా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని సంతోషంగా చెబుతున్నాను. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు ప్రభుత్వం నమ్మకం కలిగిస్తూ అడుగులు ముందుకు వేస్తోంది. మిచాంగ్ తుపాన్‌లో పంట నష్టపోతే, రంగు మారిన ధాన్యం గతంలో ఎప్పుడూ చూడలేదు. ఈ ప్రభుత్వంలో రైతు నష్టపోకూడదని మొట్ట మొదటిసారిగా అటువంటి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నాం. మిచాంగ్ తుపాన్‌లో రంగుమారిన, తడిసిన ధ్యానం 3 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. అన్ని రకాలుగా అందాల్సిన సాయాన్ని అందించాం. గతేడాది ఖరీఫ్‌లో వర్షాభావం, రబీలో వచ్చిన మిచాంగ్ తుపాన్‌లో నష్టపోయిన 11.60 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.12.90 కోట్లు ఈ రోజు విడుదల చేస్తూ అడుగులు ముందుకు వేస్తున్నాం. ప్రతి అడుగులోనూ కూడా రైతులకు ఎప్పుడు సహాయం అందాలి. ఎప్పుడు తోడుగా ఉండాలని సమయానికి అందిస్తున్నాం. ఈ 58 నెలల కాలంలో 58.56 లక్షల మంది రైతులకు రూ.7800 కోట్లు ఇన్‌సరెన్స్ సొమ్ము అందించాం. రైతుల నుంచి ప్రీమియం కట్టించుకోలేదు. గత ప్రభుత్వ పాలనతో పోల్చితే ఇన్సూరెన్స్ 30.08 లక్షల మందికి మాత్రమే అందించారు. ప్రతి ఏటా చంద్రబాబు పాలనలో కరువే. రూ.3411 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఇచ్చింది. మన ప్రభుత్వం వచ్చిన తరువాత దేవుడి దయతో వర్షాలు సకాలంలో పడుతున్నాయి. కరువు మండలాలు ప్రకటించాల్సిన అవసరం రాలేదు. 54.50 లక్షల మందికి తోడుగా నిలిచాం. రైతులకు ఈ-క్రాప్ ద్వారా ఇన్సూరెన్స్ అందిస్తున్నాం. గతంలో రైతులు బ్యాంకు రుణాలు తీసుకున్న సమయంలోనే 5 శాతం ప్రీమియం తీసుకునేవారు. అలాంటి పరిస్థితి నుంచి ఈ రోజు ఎన్నో మార్పులు జరిగాయి. ఇది కొత్త ఒరవడి అన్నది ఈ 58 నెలల పాలనలోనే జరిగింది. ప్రతి రైతుకు రూ.31500 ఇచ్చింది గతంలో ఎప్పుడూ లేదు. రైతులు సాగు చేసే సమయంలో ప్రభుత్వం అండగా నిలిచిన సందర్భాలు ఎప్పుడూ లేవు. 63 శాతం మంది రైతులకు 0.5 హెక్టార్ మాత్రమే భూములు ఉన్నాయి. ఈ రైతులకు క్రమం తప్పకుండా రైతు భరోసా సాయం క్రమం తప్పకుండా అందిస్తుండటంతో రైతులకు 80 శాతం పెట్టుబడిసాయంగా ఉపయోగపడుతోంది. ఈ నాలుగేళ్లలో సమృద్ధిగా వర్షాలు కురిశాయి. గతేడాది మాత్రం కొంత వర్షాభావ పరిస్థితుల్లో 7 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాం. ఈ ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు ఈ రోజు నష్టపరిహారం అందిస్తున్నాం. ఈ రోజు రూ.840 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. మిచాంగ్ తుపాన్‌లో నష్టపోయిన 4.60 లక్షల మందికి ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. 11 లక్షల మంది రైతులకు రూ.1300 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం.

# తెలుగుదేశం పార్టీతోనే పేదల సమస్యలు పరిష్కారం - మొహమ్మద్ నసీర్, పేమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 5 వ డివిజన్ రామిరెడ్డి తోట, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం జనసేన పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు గుంటూరు %పీ% అభ్యర్థి పేమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్ర టీడీపీ నాయకులు దాసరి రాజామాస్టారు, చిట్టి బాబు గారు నగర జనసేన అధ్యక్షులు నేరెళ్ల సురేష్ గారు స్థానిక నాయకులు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతు గుంటూరు తూర్పు నియోజకవర్గం లో పేదలు మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని వారి సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి కచ్చితంగా రావాలని యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా రాజధాని నిర్మాణం జరగాలన్న వర్గాల ప్రజలు ఏకమై తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గాని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిలక వెంకటేశ్వర్లు, కోనకళ్ల సత్యం,బూర్స్ వెంకటేశ్వ రావు, బాబు రావు, బషీర్, నాగయ్య, కృష్ణ దుర్గా అశోక్, లాజర్, ఉమా మహేశ్వరీ, శివకోటి జనసేన నాయకులు :- దుర్గా, శరత్, తదితరులుపాల్గొన్నారు

# అగ్నిప్రమాదం బాధితులకు ఆర్థిక సాయం చేసిన అంబటి మురళీకృష్ణ

గుంటూరు, మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం 19వ వార్డు ఎస్టీ కాలనీ లో అగ్నిప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో ఇళ్ళు పూర్తిగా దగ్ధమయ్యా.. ఆస్తి నష్టం జరిగింది.. విషయం తెలుసుకున్న మన పొన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు.. తీవ్ర దుఃఖములో ఉన్న వారిని ఓదార్చి వారికి అండగా ఉంటానని హామీ యిచ్చారు.. ఒక్కకరి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.. గుంటూరు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వం నుండి కూడా తగిన సాయం చేయాలని కలెక్టర్ ని కోరారు. పొన్నూరు నియోజకవర్గ ప్రజలను ఆదుకోవడం నా బాధ్యతని .. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అంబటి మురళి కృష్ణ అన్నారు..



# గుంటూరు జిల్లా - క్రీడల ఖిల్లా - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తామెప్పుడూ సిద్ధంగా ఉంటామని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగం అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. సీఎం సంపూర్ణ సహకారంతో గుంటూరు జిల్లాను క్రీడల ఖిల్లాగా తీర్చిదిద్దుతామని ఆయన ప్రకటించారు. అంకిరెడ్డి పాలెం సమగ్రాభివృద్ధిలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన అత్యాధునిక సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్టును స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణ బ్రహ్మారెడ్డి, అంకిరెడ్డిపాలెం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ నేతలు, క్రీడాధికారులతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలసి ఆయన కొద్దిసేపు సరదాగా బాస్కెట్ బాల్ ఆడి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, విద్యారంగం తర్వాత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు క్రీడారంగం ద్వారానే పుష్కలంగా లభిస్తున్నట్లు చెప్పారు. ముందు చూపు గల ముఖ్యమంత్రి వైయస్ జగన్ అందుకే విద్యారంగం తర్వాత రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు వెల్లడించారు. ఆయన ఆలోచనా విధానానికి అనుగుణంగా తాము కూడా జిల్లాలో అన్ని రకాల క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే తన స్వగ్రామమైన అంకిరెడ్డిపాలెంలో తొలుత చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా జడ్పీ హైస్కూల్, జూనియర్ కళాశాలను అన్ని రకాల వసతులతో పూర్తి స్థాయిలో ఆధునీకరించినట్లు చెప్పారు. తర్వాత విద్యతో పాటు ఆయా క్రీడల పట్ల మక్కువ పెరిగేలా విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఓవైపు బాస్కెట్ బాల్ కోర్టు మరోవైపు క్రికెట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. క్రీడ ఏదయినా ప్రతిభ గల క్రీడాకారులకు పట్టం కట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. క్రీడా రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అందుకు అవసరమైన నిధులు కూడా సమృద్ధిగా కేటాయిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని స్టేడియాలను అభివృద్ధి చేయడం ద్వారా క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ క్రీడా రంగానికి ఇస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, సెక్రటరీ జి చక్రవర్తి, ద న్యూ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు డిస్ట్రిక్ ప్రెసిడెంట్ మారెళ్ళ రేవతి, సెక్రటరీ ఆంజనేయులు, జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి వెంకటేశ్వరరావు, అంకిరెడ్డిపాలెం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కుర్రి పుల్లారెడ్డి, లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, కుర్రి సాంబిరెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి, దేవగిరి వీర గంగాధరరెడ్డి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, పానుగంటి చైతన్య, పరిశపోగు శ్రీనివాసరావు, యోగేశ్వరరెడ్డి, కార్పొరేషన్ డీఈ కళ్యాణ్, బాస్కెట్ బాల్ కోచ్‌లు సుకన్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు కెవిఎస్ హైస్కూల్ నందు బుధవారం నిర్వహించిన బాలోత్సవం కార్యక్రమంలో దుగ్గిరాల గ్రామం లోని బాలికల పాఠశాల విద్యార్థులను పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో 33 పాఠశాల నుంచి ఎనిమిది వందల మంది విద్యార్థులు హాజరై 36 అంశాలలో పోటీ.లు నిర్వహించగా దుగ్గిరాల గర్ల్స్ పాఠశాల విద్యార్థినులు. ప్రగతి, వెంకటేశ్వరమ్మ, మేఘన విజయలక్ష్మి లు వివిధ పోటీల్లో బహుమతులను పొందినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా దేవి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులను. ఎమ్మెల్సీ లక్ష్మణరావు అభినందించారు.

## ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని ప్రారంభించిన సీఎం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి శాస్త్రవేత్తలు తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి తెలియజేసారు. బుధవారం సాయంత్రం తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా లాం లోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీకు సంబంధించి గత ప్రభుత్వం కేవలం శంకుస్థాపన చేసి వెళ్ళిపోతే రూ. 110 కోట్లతో నిర్మించిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఈ భవనం అనేకమంది శాస్త్రవేత్తలకు ఉపయోగపడి రైతులకు మరింత సేవల ందించే అవకాశం ఉంటుందన్నారు. రైతుల పక్షాన నిలబడి రైతులను కంటిపాపలా కాపాడుకున్న ముఖ్యమంత్రికి రైతులు ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లాం లోని ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేషన్ భవనం వద్ద నుండి ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.శారద జయలక్ష్మీ దేవి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.శారద జయలక్ష్మీ దేవి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విశ్వవిద్యాలయం సమీకృత పరిపాలన భవనాన్ని రూ.110 కోట్లతో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎంతో మంది రైతులకు సాంకేతిక సలహాలు ఇస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తులు సాధించే విధంగా సలహాలు ఇస్తూ , నిరంతరం రైతులకు అందుబాటులో వుంటూ సలహాలు అందిస్తున్న శాస్త్రవేత్తలు ఈ రోజు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 5.2 ఎకరాల్లో రూ.110 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ సౌత్ అండ్ నార్త్ బ్లాక్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా ఆనందాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వి ం వైస్ ఛాన్సలర్ల బృందం , బోర్డు మెంబర్లు , శాస్త్ర వేత్తలు , విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది, విద్యార్థులు , రైతులు పాల్గొన్నారు

# గుంటూరు నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం పచ్చదనం పెంపునకు పలు పార్కులను అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం నగరంలోని 3వ డివిజన్ లోని బాలాజీ నగర్ లోని శ్రీ వంగవీటి మోహన్ రంగా నగర పాలక సంస్థ పార్క్ 35 లక్షలతో మరియు 9వ డివిజన్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద పొత్తూరి లక్ష్మయ్య పార్క్ 31 లక్షల రుపాయలతో నగర పాలక సంస్థ అభివృద్ధి చేయగా సదరు పార్కులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో పచ్చదనం పెంపుకు మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో స్థానిక ప్రజలు ఉండేలా పార్కుల ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నామ న్నారు. అందులో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో 3వ డివిజన్ మరియు 9వ డివిజన్ లోని పార్కులను ఆధునిక హంగులతో అభివృద్ధి చేశామని, సదరు పార్కుల యందు వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ఆట వస్తువులు, గ్రీనరి ఇంకా ఇతర అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. పార్కుల ను స్థానికులకు ఎంతగానో ఉపయోగపడేలా, ఆహ్లాదం, ఆరోగ్యం అందించేలా అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటికె నగరంలోని అనేక పార్కులను ఆధునిక హంగులతో అభివృద్ధి చేశామని, ముఖ్యంగా గాంధి పార్కును అభివృద్ధి చేశామని తెలియచేశారు. పార్కుల అభివృద్ధితో పాటు నగరంలో అవసరమైన ప్రాంతాలలో వివిధ మౌలిక సదుపాయలను ఏర్పాటు చేస్తున్నామని తెలియచేశారు. తొలుత శిలా పలకాన్ని ఆవిష్కరించి, పార్క్ ప్రధాన ద్వారాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. సదరు కార్యక్రమం లో గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, కార్పోరేటర్లు పోలవరపు జ్యోతి వెంకటేశ్వర రావు, ఇర్రి ధనలక్ష్మి, వై.యస్.ఆర్. సి.పి నాయకులు ఇర్రి సాయి, రాచమంటి భాస్కర్, తోట ఆంజనేయులు, నగర పాలక సంస్థ ఈ.ఈ కోటేశ్వర రావు, డి.ఈ.ఈ శ్రీధర్ ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ఎ.డి.హెచ్ రామారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి మహిళల్లో చైతన్యం రావాలి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: ఏపీజిఈఏ జిల్లా కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఏపీజిఈఏ మహిళా విభాగం సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి పద్మావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవలసిన ఆవశ్యకత ఉందని, ముఖ్యంగా విద్యారంగంలో మహిళలు ముందంజలో ఉండటం శుభ పరిణామం అని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, మహిళామణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సుగుణ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో మహిళా సభ్యులు చైతన్యవంతంగా ఉన్నారని, మున్ముందు కూడా ఇదే స్పందన కొనసాగాలని ఆకాంక్షించారు. ఏపీజీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా మాట్లడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు జిల్లాలో ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో, అంకితభావంతో పోరాడుతున్న ఏకైక ఉద్యోగ సంఘం ఏపీజీఈఏ మాత్రమేనని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పద్మజ, హేమలత, రోజా రాణి, నీలిమ, లీలాబాయి, శారద, శేషు కుమారి, రాజ్యలక్ష్మి, గోపి కుమారి, ఝాన్సీ లక్ష్మి, శ్రీదేవి, మనోరమ, ప్రశాంతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇవ్వాలంటూ తాసిల్దార్‌కి వినతిపత్రం



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండల పరిధిలోని వెంకట కృష్ణాపురం గ్రామానికి చెందిన వారు నివేసి స్థలాలకు పట్టాలు ఇప్పించాలని బుధవారం స్థానిక తహసీల్దార్ కి వినత పత్రం అందజేశారు. వెంకట కృష్ణాపురం గ్రామంలో గత 1980లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్లు 959–2,960–1%దీ% సుమారు 4 ఎకరాలు ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి 60 మంది పేద లబ్ధిదారులకు 3 సెంట్లు చొప్పున పంపిణీ చేశారు.అప్పుడు ఉన్న అధికారులు మాకు పట్టాలు పంపిణీ చేయలేదని, గతంలో ఉన్న తహసిల్దారుని కలవడం జరిగిందన్నారు. గతంలో వారికి పట్టాలు ఇచ్చారని, కొంతమంది కావాలనే ప్రముఖ దినపత్రికలో అవాస్తవ ప్రకటనలు ప్రచురించారని తెలిపారు. విచారణ జరిపించి మాకు పట్టాలు ఇప్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు గతంలో పట్టాలు ఇచ్చిన రికార్డు తమ వద్ద లేదని, విచారణ చేసి ప్రస్తుతం నివాసం ఉంటున్న నిజమైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని తాసిల్దార్ ప్రియ రత్నం వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సుబ్బారావు, శ్రీనివాసరావు,వెంకటేశ్వరరావు దుర్గా, లక్ష్మీరాజ్యం, సామ్రాజ్యం, రామయ్య, రంగనాయకమ్మ, పాపారావు, కనక రత్నం, లక్ష్మయ్య, శ్రీను,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వాంతర్యామి భగవంతుడు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : ప్రతి జీవరాశిలోను భగవంతుడు ఉన్నాడని, ఆయన సర్వాంతర్యామి అని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు కె.వి. కోటేశ్వరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై అణ్ణన్ స్వామి రచించిన శ్రీ వేంకటేశ సుప్రభాతంలోని నాలుగవ భాగంపై బుధవారం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత కార్యక్రమాలను ఆలయ కమిటి అధ్యక్షుడు సహాయకార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ శ్రీ వేంకటేశ్వర మంగళాశాసనం పఠనం అత్యంత శుభకరమన్నారు. అందరిలో ఉన్నది భగవంతుడు ఒక్కడే అన్నారు. మంగళాశానంలోని శ్లోకాలను భక్తులచే పలికిస్తూ శ్లోకాలలోని అనేక అంతరార్థాలను, పరమార్థాలను వివరించారు. కార్యక్రమంలో మన్నవ రవిప్రసాద్, టీ.సి. కేశవరావు, మురికిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా బాలోత్సవ కార్యక్రమం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలపరిధిలోని చిలువూరు కెవి ఎస్ హైస్కూల్ నందు బుధవారం మండల బాలోత్సవ కార్యక్రమం.ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు హాజరయ్యారు. మొత్తం 33 పాఠశాల నుంచి 800 మంది విద్యార్థులు హాజరై 36 అంశాలలో పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు చిత్రలేఖనం ,డ్రాయింగ్ వ్యాసరచన, పద్యం, భావం మట్టితో బొమ్మల తయారీ కథలు బోధించడం వంటి తదితర పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్రాంతి ప్రొఫెసర్ లలితానంద ప్రసాద్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో బాల బంద్ గేయ రచయిత అలపర్తి వెంకటసుబ్బయ్య, పాఠశాల ట్రస్ట్ కాట్రగడ్డ నారాయణ బాలోత్సవం కమిటీ కన్వీనర్ మురళీకృష్ణ ,మండల విద్యా వనరుల అధికారులు కే. శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు రాజు భావనారాయణ ,షేక్. మౌలాలి గ్రామ సర్పంచి చిలువూరు మాణిక్యం, మాజీ జడ్పిటిసి సభ్యులు. యేళ్ల జయలక్ష్మి జెట్టి బాలరాజు , యేమినేనిస్టాలిన్ విద్యార్థులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు సంఘీభావం తెలిపిన గుంటూరు తెలుగుదేశం - డాక్టర్. పెమ్మసాని చంద్రశేఖర రావు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలుపేటలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని రైతు సంఘం ఆధ్వర్యంలో దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట పసుపు రైతులు ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం రైతు, రైతు నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష వద్దకు గుంటూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఇన్చార్జి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర రావు హాజరై సంఘీభావం తెలియజేశారు . దుగ్గిరాల వచ్చిన చంద్రశేఖర రావుకు గ్యాస్ కంపెనీ వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు .తదుపరి దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష. లు చేస్తున్న రైతుల వద్దకు చేరుకుని వారికి సంఘీభావం తెలియజేశారు .అనంతరం రైతు సంఘం నాయకులు ఆయనకి వినతిపత్రాన్ని అందించారు. తదనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి రైలు పేటలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ రావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు మొవ్వ చంద్ర శేఖర రావు, వల్లూరు నరసింహారావు, పుతుంబాక. సాయి కృష్ణ, గద్దె వాసు ఉ,న్నం ఝాన్సీ రాణి, అశోక్, నందిపాటి జోగారావు, పాటి. బండ్ల కృష్ణ ప్రసాద్, ఎన్ .రవి ,కరుణాకర్ రావు ,నాయుడు బాబు రావు యేమినే.నీ కోటేశ్వరరావు కాబోతు దేవదాసు ,కొప్పుల మధుబాబు ,ఇంటూరు శ్రీనివాసరావు ,నిమ్మగడ్డ నాని, చంటి, ఎద్దు ప్రసాద్, కృష్ణ రైతు నాయకులు జొన్న, శివశంకర్, రాజశేఖర్ రెడ్డి, ఎం శివసామిరెడ్డి జెట్టి బాలరాజు, వేములపల్లి వెంకటరామయ్య ,రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు మా ప్రభుత్వమే - డాక్టర్ పెమ్మసాని




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజాజీవనం గాడిన పడాలంటే టిడిపి ప్రభుత్వం కనీసం 10 ఏళ్లకు తగ్గకుండా అధికారంలో ఉండాలని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి మండలం, కృష్ణయపాలెం గ్రామంలో టిడిపి నూతన కార్యాల యాన్ని పెమ్మసాని బుధవారం ప్రారంభించారు. పెమ్మసాని రాకను పురస్కరించుకొని గ్రామ శివారులు మొదలు టిడిపి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నడుమ ఆయనను స్థానిక టిడిపి నాయకులు తీసుకువెళ్లారు. ప్రారం భోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ తన, తమ పార్టీ విజయాన్ని ప్రజలు ఎప్పుడో నిర్ణ యించేశారని, ఇప్పుడు మెజారి టీపైనే తమ దృష్టి అంతా కేంద్రీకృతమై ఉందన్నారు. స్థానికంగా, మండల పరంగా రైతులకు పలు సమస్యలు ఉన్నాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కారంపై ముందుగా దృష్టి పెడతామని డాక్టర్ పెమ్మసాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు ఆవల రవికిరణ్, ఈలప్రోలు శ్రీనివాసరావు, మంచికలపూడి వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు పాటించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయపార్టీలు, ఎన్నికల్లో పోటిచేసే అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి సార్వత్రిక ఎన్నికలు 2024 పై రాజకీయపార్టీల ప్రతినిధులకు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పర్యవేక్షణకు నియమించిన ప్రత్యేక బృందాల నోడల్ అధికారులకు, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలకు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నామినేషన్లు, పోలింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. పార్లమెంట్ కు జిల్లా ఎన్నికల అధికారి, నియోజకవర్గాలకు ఎన్నికల సంఘం నియమించిన అధికారి రిటర్నింగ్ అదికారి అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించటం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియామవళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి నియమించిన ప్రత్యేక బృందాలు నిబంధనలు ఉల్లంఘనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందని, నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకునే అధికారం ఎన్నికల సంఘానికి ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు స్క్రూట్నీ ప్రక్రియ, వాటికి అవసరమైన పత్రాలు, ఎన్నికల ప్రచారానికి తీసుకోవాల్సిన అనుమతులు, పాటించాల్సిన నిబంధనలు, పోలింగ్ రోజు అభ్యర్థులు, వారి తరుపు ఏజెంట్లు నిర్వర్తించాల్సిన విధులు, తదితర అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సార్వత్రిక ఎన్నికల 2024 శిక్షణ నోడల్ అధికారి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న ప్పుడు నిబంధనల మేరకు నిర్వర్తించా ల్సిన విధులు, చేయకూడని పనులు గురించి వివరించారు. సమావేశంలో ఆర్డీవో పి.శ్రీఖర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె.స్వాతి, రాజకీయపార్టీల ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుం టూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ), భార తీయ జనతా పార్టీ తరుపున డి శ్రీనివాస్, కమ్యూ నిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) తరుపున పి రామారావు, , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్ ఓంకార్, నోడల్ అధికారులు, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# పెండింగ్ లేకుండా ఓటర్ క్లైములు పరిష్కరించాలి - కీర్తి చేకూరి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా పై అందే క్లైమ్స్ పెండింగ్ ఉండడానికి వీలులేదని, ఎప్పటికప్పుడు పరిష్కారం చేయని బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాపై అందిన ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై ఏఈఆర్ఓలు, సూపరిండెంట్లతో బుధవారం కమిషనర్ చాంబర్ లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజికవర్గాల్లో ఓటర్ల జాబితా పై అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, బిఎల్ఓల వారిగా గడువు అనంతరం పెండింగ్ ఉన్నవారి వివరాలతో నివేదిక ఇవ్వాలన్నారు. సూపర్వైజరి అధికారులు బిఎల్ఓల వారిగా అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇతర నియోజకవర్గాల అర్జీలు ఆన్ లైన్ ద్వారా అందితే సంబందిత నియోజకవర్గ అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, వెంకట లక్ష్మీ, ప్రదీప్ కుమార్, శ్రీనివాస్, నిరంజన్ సూపరిండెంట్లు పాల్గొన్నారు.

## ఎంఆర్ఎఆర్ పీజీ స్టడీస్ ప్రిన్సిపాల్‌గా నవీన లావణ్య లత



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణా విశ్వవిద్యాలయ డా. ఎంఆర్ ఎఆర్ కాలేజీ ఆఫ్ పిజీ స్టడీస్ (నూజివీడు) ప్రిన్సిపాల్‌గా డా. నవీన లావణ్య లత నియమితులయ్యారు. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ఆదేశాలమేరకు రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణం అమలు లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ బయోసైన్సెస్ అండ్ బయోటెక్నాలజీ విభాగం లో సహ ఆచార్యులుగా భాధ్యతలు నిర్వర్తిస్తున్న డా. నవీన లావణ్య లత బుదవారం డా. ఎంఆర్ ఎఆర్ కాలేజ్ ఆఫ్ పీజీ స్టడీస్ ప్రిన్సిపాల్‌గా భాధ్యతలు స్వీకరించారు. ఆమెను రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్‌బాబు, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : బందరు మండలం ఎస్ ఎన్ గొల్లపాలెం లో బొర్రా.వెంకటదాసు, యార్లగడ్డ మహాలక్ష్మి వీరిరువురూ సామాజిక పెన్షన్ పొందుతూ గత నెలలో అనారోగ్య కారణంగా ఒకరు ప్రమాదవశాత్తు మరొకరు దురదృష్టవశాత్తు మరణించారు. శాసన సభ్యులు పేర్ని నాని సూచనలు మేరకు యువ నాయకులు కిట్టు బాబు ఆధ్వర్యంలో పెన్షన్ దారులు 100 వేసుకుని ఒక్కొక్క కుటుంబానికి 30,200/- చొప్పున మొత్తం 60,400లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టా మోహన్, నాంచారయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ గణేశన. వెంకటేశ్వర రావు, గృహ సారదులు బొర్రా సీతారామయ్య, లుక్కా వెంకటదాసు, కొప్పుల. రాటాలయ్య, అంకం నాగమల్లేశ్వరరావు, చిట్టిబొమ్మ.కొండ, వాలంటీర్లు-గంభీరపు హనుమంతరావు, కనుమూరి వెంకటేష్, గ్రామ పెద్దలు గణేశన. గోపాలకృష్ణ, బోలెం అర్జునరావు, కోనకళ్ళ మధు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి సహాయనిధి చెక్కును అందించిన మంత్రి



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : బుధవారం విజయవాడ మంత్రి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పట్టణానికి చెందిన రాచాబత్తుల వీర వెంకట ప్రసాద్ మెదడుకు సంబంధించిన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా బుధవారం విడుదల అయిన ముఖ్యమంత్రి సహాయ నిది రెండు లక్షల రూపాయలు చెక్కును లబ్దిదారునికి మంత్రి జోగి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా చెక్కును అందుకున్న రాచాబత్తుల వీర వెంకట ప్రసాద్ దంపతులు మంత్రి జోగి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యనమలకుదురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీతామందిర్ రాముకు మాతృ వియోగం



(ఫైల్ ఫోటో)

అవనిగడ్డ మేజర్ న్యూస్ : గీతా మందిర్ అభివృద్ధి కమిటీ సభ్యుడు తతతరాము (గీతామందిర్ రాము) బుధవారం మాతృ వియోగం జరిగింది. రాము మాతృమూర్తి భోగాది సీతారావమ్మ ( 66) 3 వ వార్డులోని తన స్వగృహంలో బుధవారం కన్ను మూసారు. సీతారావమ్మ మృతదేహాన్ని అవనిగడ్డ ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, వైసిపి నాయకులు తుంగల అంకారావు, బిజెపి నాయకుడు భోగాది చంద్రశేఖర్ రావు, గీతామందిర్ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు సందర్శించి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన సీతారావమ్మకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# రేపే మహాశివరాత్రి మహోత్సవం





అవనిగడ్డ మేజర్ న్యూస్ : మహా శివరాత్రి మహోత్సవానికి బాలకోటేశ్వర స్వామి వారి ఆలయం ముస్తాభవుతుంది. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలో 150 సంవత్సరాల చరిత్ర గల బాలకోటేశ్వర స్వామి వారి ఆలయం మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం జరిగే మహోత్సవానికి సిద్ధం అవుతుంది. ఎడ్లంక గ్రామానికి ఎగువ ప్రాంతంలోని 150 సంవత్సరాల క్రితం ఒక పెంకుటింట్లో పూజింపబడుతున్న లింగం కృష్ణానది వరదలకు కొట్టుకువచ్చి ఎడ్లంక సమీపన రేవులో కొప్పనాతి ఇంటి పేరు గల మత్స్యకారుల వలలో పడటంతో ఆ మత్స్యకారులు ఆ లింగాన్ని తిరిగి నదిలో విడవడం జరగ్గా అనంతరం అదే వ్యక్తి మరో సారి వల విసరడంతో రెండవ సారి కూడా అతని వలలోనికి లింగం రావడం రెండవ పర్యాయం కూడా లింగాన్ని రేవులోనికే విసిరేయడం జరగ్గా మూడవ సారి కూడా అతని వలలోనికే లింగం వచ్చి బంగారు ఛాయలో మెరుస్తూ దర్శనం ఇవ్వడంతో ఇది ఎంతో మహిమ గల లింగం అని గుర్తించిన మత్స్యకారుడు ఆ ప్రాంతంలోనే నది ఒడ్డున లింగం పెట్టడం జరిగిందని, ఆ నాటి నుండి మూడు రోజుల పాటు గ్రామంలో పెద్ద సంఖ్యలో ఉండే బసవన్నలు, ఆవులు, గేదెలు, అనేక పశువులు మేత తినకుండా నీరు త్రాగకుండా పాలు సైతం ఇవ్వకుండా నిరసించిపోవడం జరిగిందని ఆ పరిణామంతో గ్రామస్థులంతా దిక్కుతోచక ఎందువలన ఇలా జరిగిందా అని చర్చించుకోవడంతో ఆ నాటి గ్రామ పెద్ద మైనేని బాపయ్య అనే ఎడ్లంక మున్సబ్ తండ్రి విషయాన్ని తెలుసుకుని తాత్కాలికంగా ఒక తాటాకు పందిరను వేసి పూజలు చేసి నైవేధ్యాలు సమర్పించడంతో పశువులు యాదావిధిగా నీరు త్రాగడం, మేత తినడం హుషారుగా రంకెలు వేయడం జరిగిందని గ్రామ పెద్దలుచెబుతూ ఉంటారు. ఆ నాటి నుండి గ్రామంలో ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినాన్ని నిర్వహిస్తూ కాలక్రమేణ దేవాలయాన్ని భక్తుల సహకారంతో నిర్మించడం జరిగింది.

ఈ దేవాలయానికి ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున పశువులు గుడి ప్రదక్షణ చేయడం, ప్రభలు కట్టి మ్రొక్కులు తీర్చుకోవడం ఆనవాహితిగా వచ్చింది. మత్స్యకారునికి లింగం దొరికిన మొదట్లో పశువులు నీరు తాగక, మేత తినక ఇబ్బంది పడుతూ ఉండటంతో గ్రామ పెద్దల సూచనల మేరకు స్వామి వారికి పూజలు నిర్వహించి నైవేధ్యాలు సమర్పించడంతో పశువులు యాధాప్రకారం మేత తినడం, నీరు త్రాగడం జరగడంతో పశుపతి దేవునిగా ఆ నాటి నుండి పూజలందుకుంటున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం స్థానిక 14వ డివిజన్, 50,35వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మచిలీపట్నం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. 14వ డివిజన్ లో గడప గడప నిధులతో, ముడా నిధులతో సుమారు 40 లక్షల రూపాయల తో సిసి రోడ్, 50వ డివిజన్ కి సంబంధించి ముడా నిధులతో సుమారు 43 లక్షల రూపాయలతో సిసి రోడ్, 35వ డివిజన్‌లో ముడా నిధులతో సుమారు 16.04 లక్షల రూపాయలతో మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్‌లు మడపాటి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ దాదా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు, పార్టీ నాయకులు, వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన150 మంది యువకులు



గుడివాడ, మేజర్ న్యూస్: బీసీ నాయకుడు దేవరపల్లి కోటి నేతృత్వంలో 150 మంది యువకులు వైసీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే కొడాలి నాని వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ టీడీపీకు బీసీలు ఎప్పుడో దూరమైపోయారన్నారు. అన్ని విభాగాల్లో బీసీలకు 50% పదవులు ఇస్తున్న ఘనత సీఎం జగన్ దే అన్నారు. చంద్రబాబు సీట్లు అమ్ముకుంటున్నాడని, దానికి నిదర్శనం గుడివాడనే అన్నారు. పార్టీ కోసం పని చేసే వారిని కాకుండా రూ. 150 కోట్లకు గుడివాడ సీటును ఎన్నారైకు అమ్ముకున్న ఘనత చంద్రబాబుదే అన్నారు. కుక్క కాటుకు చెప్పు దెబ్బలా అమెరికా ఎన్ఆర్ఐకు గుడివాడ ప్రజలు బుద్ధి చెబుతారని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రామును ఉద్దేశించి కొడాలి నాని మాట్లాడారు.

## ఎంపీ పదవి కోసమే పురందేశ్వరి బీజేపీని, టీడీపీకి తాఖట్టు పెడుతోంది



గుడివాడ, మేజర్ న్యూస్: జగన్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తుందని పురందేశ్వరి తెగ బాధపడుతున్నారని, ఇదంతా బీజేపీని, టీడీపీకి తాఖట్టు పెట్టి ఎంపీ అయ్యేందుకేనని ఎమ్మెల్యే కొడాలి నాని ఆరోపించారు. పురందేశ్వరి ఆరోపణలకు ఎమ్మెల్యే కౌంటర్ ఇచ్చారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారంగానే ఏపీ ప్రభుత్వం అప్పులు చేస్తుందన్నారు. పరిమితికి మించి చేసినట్టయితే ఢిల్లీలో ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. ఎంపీ అవ్వడానికి బీజేపీని, టీడీపీకు తాకట్టు పెట్టడానికి పురిందేశ్వరి ప్రయత్నిస్తుందన్నారు.

## లక్షా 50కోట్ల బీసీ సబ్ ప్లాన్ చారిత్రాత్మకం

**టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము**

**- గుడివాడ టీడీపీ కార్యాలయంలో జయహో బీసీ సదస్సు సక్సెస్ మీట్**



గుడివాడ, మేజర్ న్యూస్: లక్షా 50కోట్ల బీసీ సబ్ ప్లాన్ చారిత్రాత్మకమని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ టీడీపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జయహో బీసీ సదస్సు సక్సెస్ మీట్ నిర్వహించారు. బీసీలకు చంద్రబాబు ఇచ్చే గౌరవం, ప్రాధాన్యత ఏంటో ఈసదస్సులో స్పష్టంగా కనిపించిందన్నారు. టీడీపీ జనసేన కుటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని బీసీ సోదరుల స్థితిగతులు సమూలంగా మారుతాయన్నారు. బీసీ సోదరుల రాయితీలు తొలగించి, ప్రయోజనాలను హరించిన సీఎం జగన్ ప్రభుత్వం, బీసీలను ఉద్ధరించానని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం కల్పిస్తానంటూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్ర భారత చరిత్రలో బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. బడుగులకు గోడుగులా నిలబడి వారికి రాజ్యాధికారం కల్పించింది అన్న ఎన్టీఆర్ అన్నారు. బీసీ సోదరులందరూ ఏకతాటిపైకి వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ నాయకులు యార్లగడ్డ సుధారాణి, వసంతవాడ దుర్గారావు, మజ్జాడి నాగరాజు, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కోలవెన్ను గోపాలకృష్ణ, అర్జేపల్లి పాండు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సొంటి రామకృష్ణ, రాధాకృష్ణ,కోడూరి ప్రభు, తదితర బీసీ నాయకులు బీసీ డిక్లరేషన్ పై హర్షం వ్యక్తం చేసి, చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన నాయకులు శ్రీకాంత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలక్షేప మండప నిర్మాణ పనులకు శంకుస్థాపన



## త్వరగతిన నిర్మాణం పూర్తి చేసుకొని, మండపం భక్తులకు అందుబాటులోకి వస్తుందన్న ఎమ్మెల్యే

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలంలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో నూతనంగా నిర్మించనున్న దేవస్థాన కాలక్షేప మండప నిర్మాణ పనులను, భూమి పూజ నిర్వహించి ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. తొలుత పట్టు వస్త్రాలను శిరస్సుపై పెట్టుకుని ఊరేగింపుగా వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నాని, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి సమర్పించి తన మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాలక్షేప మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొడాలి నాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నానికు వేద పండితులు వేద ఆశీర్వాదాలు అందించగా, దేవదాయ శాఖ అధికారులు దేవస్థాన సంప్రదాయం ప్రకారం అమ్మవారి ఫోటో, ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. అమ్మలుగన్న అమ్మ శ్రీ కొండాల అమ్మవారి ఆశీస్సులతో యావత్ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేరు విధంగా గుడివాడ నియోజకవర్గంలోని దేవాలయాలను ప్రభుత్వ నిధులతో పాటుగా దాతల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనాల పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కానూరి సురేష్, ధర్మకర్తల కమిటీ చైర్మన్ శేషం గోపి, సభ్యులు కొమ్మనబోయిన రవిశంకర్, డోకాల భాగ్యలక్ష్మి, పామర్తి వెంకటస్వామి, బాడిగ లీలా సౌజన్య, నారేపాలెం విజయనిర్మల, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాలేటి చంటి, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, మండల వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు పెన్నేరు ప్రభాకర్ రావు, యూత్ అధ్యక్షుడు గుదే రవి, శేరిదగ్గుమిల్లి ఎంపిటిసి ముక్కు సోమేశ్వరరావు, వడ్లమన్నాడు ఎంపీటీసీ మండా దిలీప్ కుమార్, వడ్లమన్నాడు సర్పంచ్ కటికల జ్యోతి, డోకిపర్ సర్పంచ్ గోసాల జ్యోతి, గాదెపూడి సర్పంచ్ వీర్నాల లక్ష్మణరావు, పోలిమెట్ల సర్పంచ్ అడుసుమల్లి రామ్మోహన్, చంద్రాల సర్పంచ్ కాలిశెట్టి అర్జున్ రావు, గిరి బాబాయ్, గరికపాటి గోపి, మంటాడ చలమయ్య, అబ్దుల్ రహీం, కుంచపర్తి సాయి, అప్పినేడి నాంచారయ్య, అప్పినేడి భాస్కరరావు, పెనుమాల రంగారావు, కిషోర్ నాయుడు, బెజవాడ సముద్రుడు, కొడాలి ప్రసాద్, చందన నాగన్న నాయుడు, గోసాల కుమార్, గోసాల లవ కుమార్, అల్లూరి ఆంజనేయులు, పామర్తి హరిబాబు, నిమ్మగడ్డ కుటుంబరావు, సాయన హరిబాబు, మహా రెడ్డి మురళి, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవదాయశాఖ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.





## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

### జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి షేక్ ఇమామ్

**గన్నవరం, మార్చి 6, మేజర్ న్యూస్ :** ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు హాజరైన మహిళలను ఉద్దేశించి మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి అన్నారు. ప్రతి మహిళ కుమార్తెగా, సోదరిగా, భార్యగా, తల్లిగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇంటికి దీపం ఇల్లాలు కనుక ఇల్లాలు చదువుకుంటే ఖచ్చితంగా ఆ కుటుంబంలోని పిల్లలందరూ కూడా బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటారు. ఇందిరా గాంధీ, మదర్ థెరిస్సా, కల్పన చావ్లా, సావిత్రిబాయి పూలే, కిరణ్ బేడీ ఇలా అనేకమంది మహిళలు వివిధ రంగాలలో ముందుండి మిగతా మహిళలందరికీ కూడా మార్గదర్శకంగా ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో బి లక్ష్మి ని, జి అరుణలత ని, షేక్ షాకిర ని, షేక్ ఆసియా లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ నానారావు, సిఆర్పి దుర్గా దేవి, షేక్ హసీనా, అశోక్ రాణి, జయశ్రీ,, విజయలక్ష్మి, సునీత, నలిన, రామభద్ర రాజు, రామరాజు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలి దంపతులకు బుద్ధప్రసాద్ ఆశీర్వచనాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నూతన మండలి దంపతులకు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆశీసులు అందచేశారు. మండల పరిధిలోని పులిగడ్డ గ్రామానికి చెందిన మండలి రామకృష్ణ కుమార్, శేషుకుమారిల కుమారుడు బాల నాగ సాయి కిరణ్, దివ్యలను బుధవారం మండలి బుద్ధప్రసాద్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు మండలి రాంమోహన్‌రావు, మండలి సుధీర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జనంలో మనం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను నేరుగా మారుమూల గ్రామీణ ప్రజలకు సైతం తపాలా శాఖ సేవలందిస్తుందని బుధవారం మచిలీపట్నం తపాలా శాఖ డివిజన్ సూపరిడెంట్ కె.ఆదినారాయణ అన్నారు. బుధవారం అవనిగడ్డలో జనం లోనికి మనం కార్యక్రమంలో భాగంగా భారతదేశ తపాలా వ్యవస్థ అతిపురాతనమైనదని, ఘన చరిత్ర కలిగినదని దేశ నలుమూలలకు సేవలు కల్పిస్తున్న తపాలా శాఖ పూర్తిగా డిజిటల్ కాబడి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందిస్తుందన్నారు. భారతదేశ ప్రజలను పొదుపు దిశగా అడుగులు వేయించి ఆర్థిక అక్షరాశ్యులుగా తీర్చి దిద్దడం కోసం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించి నేరుగా మారుమూల గ్రామ ప్రజలకు సైతం తపాలా శాఖ సేవలైన సేవింగ్స్ ఖాతా, టైమ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, పోస్టల్ ఇన్సూరెన్స్‌లు, సేవింగ్ సర్టిఫికేట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, పేమెంట్స్, బ్యాంక్ సేవలు మొదలైన వాటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చి ప్రజలకు అందించనున్నామని వివరించారు. ఇందు కోసం ప్రజలందరూ ఎస్.బి, ఆర్.డి, టి.డి, ఎన్.ఎస్.ఇ, పి.పి.ఎఫ్ లతో పాటు సమృద్ధి యోచన, ఇన్సూరెన్స్ పాలసీలు, ఆరోగ్య భీమా కల్పించే పాలసీలను భారత ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్‌మాస్టర్ కె మంగమ్మ, పోస్టల్ సిబ్బంది, పోస్టల్ ఏజెంట్లు, పాల్గొని పోస్టల్స్ స్కీమ్స్ వివరాలను తెలియచేశారు.



## కేజీ వై రోడ్డును ఎప్పుడు నిర్మిస్తారు ?

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని జి కొండూరు గ్రామం నుండి దుగ్గిరాలపాడు వరకు రోడ్లు అద్వాన పరిస్థితిలో ఉన్నాయి. మంచిగా ఉన్నా రోడ్లను పగలగొట్టి పని ప్రారంభించారు. సంతోషం కానీ ఇప్పటివరకు జి.కొండూరు నుండి దుగ్గిరాల పాడు వరకు. రోడ్డుని పట్టించుకునే నాధుడే లేడు. సుమారుగా 10 గ్రాముల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటోలు గానీ బైకులు గాని వెళ్ళలేని పరిస్థితి. జి కొండూరు మండలంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు. ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోని వైనం. ప్రజలు వివిధ రూపంలో ప్రభుత్వానికి టాక్సీలు కడుతున్నారు. అయినప్పటికీ కూడాను. అధికారులకు ప్రజా ప్రతినిధులు ఒక్కసారి అందరూ కలిసి ఈ రోడ్డును సందర్శించి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## బీసీ సోదరులు టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి




**కంచికచర్ల మార్చి 6 మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీరని ద్రోహం జరిగిందని తెలుగుదేశం పార్టీ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేసినేని చిన్ని అన్నారు, టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న బీసీల సంక్షేమం కోసం అన్ని రాయితీలతోకూడిన బీసీడిక్లరేషన్ ప్రకటించడం సంతోషదాయకమన్నారు. స్థానిక టీడీపీపార్టీ కార్యాలయంలో బుధవారం బీసీ డిక్లేర్షణ్ పై నందిగామ నియోజకవర్గం బీసీ నాయకులుతో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్( చిన్ని) నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కేశినేని శివనాథ్ లు మాట్లాడుతూ నేడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. నా బీసీలు నా ఎస్సీలు నా ఎస్టిలంటూ జగన్ రెడ్డి తన గుండెల మీద చేయి వేసుకొని మరి పచ్చిగామోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. గత టీడీపీ హయంలో బీసీ కులాల వారికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వారు తెలిపారు. నేడు చంద్రబాబుబీసీల సంక్షేమ అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్నబీసీ కుటుంబాలప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా10 అంశాలతో అనేక రాయితీలతోకూడిన బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క బీసీ కి న్యాయం జరిగే విధంగా చూస్తున్నారని వారు తెలిపారు. ఈ బీసీ డిక్లరేషన్ను పై బీసీ నాయకుల తో పాటు టీడీపీ కార్యకర్తలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీసీ నాయకులకు సూచించారు. రేపు రాబోవు 2024 ఎన్నికల్లో బీసీలు అంత ఏకతాటితో నిలిచి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని వారు కోరారు. అనంతరం బీసీ డిక్లరేషన్ కరపత్రాలను బీసీ నాయకులతో కలిసి వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, గుత్తారత్నం, గుర్రం రామకృష్ణ, ఆర్ఎస్ ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు, కాసర్ల లక్ష్మినారాయణ, కొత్తురోజు శ్రీనివాసచారి, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు, నల్ల నాగుల అరుణ, షేక్ మస్తాన్, ఓర్సు రాజేష్, టీడీపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్తా ఓంకార్, పలుర్ బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారం చేరవేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయండి



**అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి**

**సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్ రెడ్డి**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేసే విజయవంతంగా నిర్వహించడంలో ఎన్నికల అధికారుల సూచనలు మేరకు సమన్వయం పని చేయాలని సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ టి.విజయ్ కుమార్ రెడ్డి సమాచార శాఖ సిబ్బం దికి సూచించారు. సాధారణ ఎన్నికల సందర్భంగా మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేట్ మోనిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి ) మీడియా మోనిటరిం గ్ కమిటీ (ఎంఎంసి) సోషల్ మీడియా మోనిటరింగ్ కమిటీ లు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి గురువారం నగరంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో డిఐపిఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి త్వరలో ఎన్నికలు జరగనున్న ఎన్నికల నేప థ్యంలో సమాచార శాఖ కార్యాలయం ద్వారా ప్రత్యేక సేవలు అందించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు నియోజకవర్గం ఉన్నాయన్నారు. నియోజకవర్గం ఏర్పాటు జరిగినప్పటి నుంచి జరిగిన ఏ అభ్యర్థి ఎంత మెజార్టీతో గెలుపొందింది సమీప ప్రత్యర్థి పోలైన ఓట్లు తదితర వివరాలతో సమాచారాన్ని ప్రత్యేక బోర్డుల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), మీడియా సెల్, సోషల్ మీడియా సెల్ ద్వారా విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి సూచనలను పరిగణం లోకి తీసుకుని అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని మీడియా ప్రతి నిధులకు సకాలంలో అందజేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు పోలింగ్ కౌంటింగ్ పాస్ లు జారీ చేసేందుకు ఎన్నికల అధికారులకు నివేదిక లు సమర్పించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికా రుల సూచనలు మేరకు సమన్వయం పని చేసి విజయవంతం ఎన్నికలు నిర్వహించడంలో భాగస్వామ్యులు కావాలని కమీషనర్ విజయ్ కుమార్ రెడ్డి సూచించారు. డిఐపిఆర్ఓ కార్యాలయం సందర్శనలో కమీషనర్ వెంట డిఐపిఆర్ఓ యు. సురేంద్ర నాథ్, డిపిఆర్ఓ ఎస్ వి మోహనరావు, డివిజనల్ పిఆర్ఓ కె.రవి, ప్రచార సహాయకులు వి.వి.ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు




**గన్నవరం, మార్చి 6, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా ఎస్పీ అధాన్ నయీం ఆస్మిన్ ఐపీఎస్, గన్నవరం డిఎస్పి జయసూర్య యొక్క ఆదేశాలపై గన్నవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు వారి యొక్క సిబ్బందితో రహదారి ప్రమాదాల నివారణ కొరకు అవగాహన సదస్సును నెట్టూరి టెక్నికల్ ట్రైనింగ్ ఫౌండేషన్ సంస్థలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో ఎక్కువగా యువత ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేస్తున్నవారు గురి అవుతున్నట్లు ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాలు జరిగిన సమయాలలో హెల్మెట్ కాపాడుతుందని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేసినారు. విద్యార్థినీ, విద్యార్థులు యువ రక్తం కలిగినటువంటి వారు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలకు సంబంధిత రికార్డులు లేకుండా నడపడం వలన ట్రాఫిక్ నియమ నిబంధనలు అనుసరించి ఎక్కువ జరిమానాలు విధించడం జరుగుతుందని, ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థినీ విద్యార్థులు తక్కువ వయసు కలిగినటువంటి వారు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోవడం వలన ప్రమాదాలకు గురవుతూ వారి యొక్క విలువైన ప్రాణాలు పోవటం, అంగవైకల్యాలు కలుగుతున్నాయని, దేశానికి వెన్నెముకైన యువత ప్రమాదాలకు గురవుతున్న విషయాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధను తీసుకుంటూ ప్రమాదరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దుట కొరకు ఎక్కడకక్కడ ట్రాఫిక్ పోలీస్ వారిని నియమిస్తూ రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు, విద్యార్థిని, విద్యార్థులు ముందుగా ఒక విషయాన్ని గ్రహించాలని వేగం వద్దు ప్రాణం ముద్దు అనే ఒక సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రతి ఒక్కరూ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యానిధిని విద్యార్థులు వారి యొక్క బంగారు భవిష్యత్తు రూపకల్పన కొరకు వారి యొక్క తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధన కొరకు కృషి చేస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యార్థిని, విద్యార్థులకు హితవు పలికారు.

# ఐటీడీపీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**కంచికచర్ల మార్చి 6 మేజర్ న్యూస్ :** ఐటీడీపీ వారు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరి కృషి చేయాలని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలియజేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులకు పలు యాపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం నాయకులు కేసినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఐ టి డి పి సభ్యులు యాపుల ద్వారా టీడీపీ ప్రవేశపెట్టిన పలు పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని,నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పై గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువయ్యేలాసోషల్ మీడియా, ఫేస్బుక్లో యూట్యూబ్, వాట్సాప్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని వారికి సూచించారు. మనం అధికారంలో లేకపోయినా చిరు వ్యాపారులైన అనేకమందికి తోపుడుబండ్లు గాని ఇస్త్రీ పెట్టెలు కానీ ఉచిత వైద్య శిబిరాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎన్నో కల్పించడం జరిగిందని తెలిపారు దేశం పార్టీ తరఫున అందించిన పథకాలను పలు యాపుల లో వచ్చే విధంగావిస్తృతంగా ప్రచారం చేయాలని వారు సూచించారు. మనం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరువ చేసే విధంగా ఐటీడీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు విజయవాడ పార్లమెంటరీ ఐ టీడీపీ నాయకులు చిరుమామిళ్ల కృష్ణ కొత్తు రోజు శ్రీనివాసచారి శేషు ప్రదీప్ నియోజకవర్గ ఐ టీడీపీ సభ్యులు పాల్గొన్నారు



## మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**కృత్తివెన్ను, మార్చి 6 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కృత్తివెన్ను గుడిదిబ్బ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారు, శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తారీకు నుండి 11వ తారీకు వరకు ఆలయ చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో తెలియజేశారు. 7వ తారీకున అంకురార్పణతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని 8వ తారీకున మహాశివరాత్రి తీర్థం దర్శనార్థం విచ్చేసిన భక్తులకు దర్శన విషయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉచిత దర్శనం,ప్రత్యేక దర్శనం,విఐపి దర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దర్శన అనంతరం భక్తులు సహకారంతో అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించటం జరుగుతుందన్నారు. 8వ తారీకు రాత్రి 09.47 నిమిషములకు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం 9వ తారీకు రాత్రి 09. 05 నిమిషములకు శ్రీ స్వామివారి కోనేరులో ప్రత్యేక హంస వాహనంపై తెప్పోత్సవం, 10వ తారీకు మధ్యాహ్నం 4.11 నిమిషాలకు రథోత్సవం నిర్వహించబడనని తెలిపారు. 8వ తారీకున ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పెడన శాసనసభ్యులు జోగి రమేష్ దంపతులు కల్యాణం సందర్భంగా స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించనున్నారని వివరించారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక స్థానిక ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకోనున్నట్లు పేర్కొన్నారు. మహాశివరాత్రి మూడు రాత్రులు పలు ఆధ్యాత్మిక పౌరాణిక నాటికలు ప్రదర్శింపపడతాయన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చేభక్తులకు ఉచిత మజ్జిగ, పాలు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామన్నారు. దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## నందివాడలో వెనిగండ్ల రాము పర్యటన



**నందివాడ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఇలపర్రు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి లక్ష్మీ నరసింహ పురంలో బుధవారం కొనసాగించిన వెనిగండ్ల రాము. గ్రామ పర్యటనలు రాము వెంట భారీ ర్యాలీగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. రాము ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజానీకానికి పంపిణీ చేశారు. చిన్నా పెద్ద అనే వ్యత్యాసం లేకుండా రాముకు మద్దతు తెలియజేసిన రైతులు, యువత గ్రామ ప్రజలు. రాముకు వీధి వీధినా మంగళ హారతులతో స్వాగతం పలుకుతు, రాముకు విజయ తిలకం దిద్దుతున్న మహిళా సోదరీమణులు. ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఏసుక్రీస్తు ప్రతిమ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా తమను పట్టించుకునే వారు లేరంటూ తమ సమస్యలను రాము వివరించిన ఇలుపర్రు గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు, సాగిన రాము పర్యటన. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నేడు ఇలపర్రు గ్రామస్తులు చూపిన ఆదరణను ఎన్నటికీ మరువలేనన్నారు. వైసీపీ అంతం ఎంత దూరంలోనో లేదన్నారు. ఏ ఇంటికెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే చేసిన అరాచకాలను ప్రజలే మాకు వివరిస్తున్నారు. గుడివాడ నియోజవర్గంలో వ్యవస్థలన్నింటినీ నిస్తేజం చేసి అమాయక ప్రజల వద్ద ఎమ్మెల్యే అనుచరులు కొట్టుకు తింటున్నారన్నారు. ఇలపర్రు గ్రామపంచాయతీ పరిధిలోనీ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తామంతా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు,గుడివాడ జనసేన ఇంచార్జ్ పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నందివాడ టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్,నందివాడ మండల మాజీ ఎంపీపీ చాట్రాగడ్డ రవి కుమార్, పోలుకొండ మాజీ ఎంపీటీసీ ఉప్పల వెంకటేశ్వరరావు కాగరాల సురేష్, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.